# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | సోమవారం, | పేజీలు: 08

సంపుటి: 2 సంచిక: 283 | ఆగస్టు 19, 2024 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వీ గారు.

## తెలంగాణలో మరో 5 రోజులు వర్షాలు

### 25 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ

ఈరోజు 25 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ

గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురు గాలులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశంఆదిలాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్..

భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, మహబూబాబాద్.. వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలకు ఎల్లో అలెర్ట్

సిద్దిపేట,యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్.. వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి.. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో వర్షాలు

## మా ఇందిరమ్మ రాజ్యానికి

# పాపన్న జీవితం ఆదర్శం

- ఆయన పుట్టిన ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరుస్తాం
- అందుకోసం రూ.4.70 కోట్లు మంజూరు చేశాం
- సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్ : తమ ఇందిరమ్మ రాజ్యానికి పాపన్న జీవితం ఆదర్శమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.రాజ్యాన్ని అధిష్టించాలి, పాలించాలి బడుగులకు అవకాశాలు ఇవ్వాలని ఆయన భావించేవారని తెలిపారు. దాన్ని ఆయన చేసి చూపించారని వివరించారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."పాపన్న పుట్టిన ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి 4.70 కోట్లు మంజూరు చేశాం . పాపన్న జీవిత చరిత్రపై రూపొందించిన పాకెట్ బుక్కును ప్రతి గ్రామానికి పంపాలి.. ఈ పుస్తకాన్ని విరివిగా ప్రజల వద్దకు తీసుకెళ్లాలి ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తుంది..కూలిగా వెళ్లి జమిందార్ వద్ద చేరి సహచరులందర్నీ యుద్ధానికి సిద్ధం చేశారు. ఈ సమాచారం లీక్ కావడంతో జమీందారు అందర్నీ బంధిస్తే ఎన్ని ఇబ్బందులు వచ్చినా తలవంచకుండా స్నేహితులని సైనికులుగా మార్చి జమీందారు కోటలను పాపన్న జయించారు. వరంగల్ కోటనే కాదు, గోల్కొండ కోటను జయించారు. జమిందార్లతో పోరాటం ప్రాణానికే ప్రమాదం అని తల్లివారించిన పాపన్న ప్రజల కోసం ముందుకే వెళ్లారు.పాపన్న జయంతి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం బలహీనవర్గాల పట్ల రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. బలహీన వర్గాలకు స్ఫూర్తినిచ్చేలా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమం చేపట్టింది. ప్రజా ప్రభుత్వంలో బలహీన వర్గాలకు పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయించి కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతున్నాం. విద్యా వ్యవస్థ ద్వారానే మార్పు సాధించవచ్చని 5000 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ఉచితంగా ఆన్లైన్ కోచింగ్ ఇప్పించనున్నం. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ప్రతి నియోజకవర్గంలో నిర్మిస్తాం. హక్కులు, కోర్టులు, చట్టాలు లేని సమయంలోనే సర్వాయి పాపన్న ఎన్నో విజయాలు సాధించి స్ఫూర్తిగా నిలిచారు. భారతదేశ మొత్తం పాలించిన బలమైన సైన్యం కలిగిన మొగల్ చక్రవర్తులను సామాన్యులను కూడగట్టి సర్దార్ పాపన్న ఓడించాడు. సంకల్పబలం ఉంటే ఏదైనా సాధించవచ్చు అన్నగారికి పాపన్న నిదర్శనం.పాపన్న జీవిత చరిత్రను ప్రచారం చేయడానికి నిధుల కొరత లేదు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రణాళికలు రూపొందిస్తే వాటిని ఆమోదిస్తాం. నగరం నడిబొడ్డులో సర్వాయి పాపన్న విగ్రహం ఉండాలని పెద్దలు కోరుతున్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆ బాధ్యతను అప్పగిస్తున్నాం. స్థలం గుర్తింపు, ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేసి తీసుకు వస్తే ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పాపన్న గౌడ్ ఆలోచనలనే ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తన సందేశాన్ని తెలియజేయాల్సిందిగా కోరారు..." అని డిప్యూటీ సీఎం తెలిపారు

## గడువు పెంపు

### బీసీ గురుకుల కాలేజీలో బి ఏ యానిమేషన్ కోర్సుల్లో చేరేందుకు గడువు పెంపు

- 24వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలి
- ఇంటర్ పూర్తి చేసిన వారు అర్హులు
- ఎం జె పి కార్యదర్శి బడుగు సైదులు

బీసీ గురుకుల ఫైన్ ఆర్ట్స్ డిగ్రీ కాలేజీ లో చేరేందుకు దరఖాస్తు చేసుకునే గడువును ఈనెల 24 వ తేదీ వరకు పెంచారు. వరుసగా వచ్చిన సెలవుల కారణంగా విద్యార్థుల వినతి మేరకు దరఖాస్తు చేసుకునే గడువు పెంచామని ఎం జె పి కార్యదర్శి బడుగు సైదులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. వెబ్ సైట్ https://mjptbcwreis.telangana.gov.in లో పూర్తి వివరాలు అందుబాటులో ఉన్నాయన్నారు .



## నేడు గ్రీన్ పార్క్ హెూటల్ లో

### ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ...

హైదరాబాద్, ఆగస్టు 18:: సోమవారం ఉదయం సికింద్రాబాద్ గ్రీన్ పార్క్ హెూటల్ లో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖా ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలోరాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొనున్నారు.రాష్ట్ర మీడియా అకాడమీ అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు, ముఖ్యమంత్రి కార్యాలయం సిపిఆర్వో అయోధ్య రెడ్డి, పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనున్నారు.ఈ విభాగంలో విశేష సేవలు అందించిన పలువురు ఫోటోగ్రాఫర్ లను అవార్డ్స్ అందజేయడంతో పాటు సన్మానించడం జరుగుతుందనిఅధికారులు తెలిపారు.

## హైదరాబాద్ అభివృద్ధిలో క్షత్రియుల పాత్ర ఎంతో ఉంది

### సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ లో అన్ని రంగాల అభివృద్ధిలో క్షత్రియుల పాత్ర ఎంతో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన అభినందన సభకు సీఎం ముఖ్య అథితిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."రాజులు ఏ రంగంలోనైనా రాణిస్తారు.. ఇందుకు వారి శ్రమ,పట్టుదలే కారణం.

సినీ రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వ్యక్తి కృష్ణంరాజు..ఇప్పుడు హాలీవుడ్ తో పోటీ పడేలా రాణించిన బాహుబలి ప్రభాస్.కఠోరమైన శ్రమ, పట్టుదల కారణంగానే వివిధ రంగాల్లో క్షత్రియులు రాణించారు.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బోసురాజు గారు అత్యంత క్రియాశీల పాత్ర పోషించారు.

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో తనకు టికెట్ రాకపోయినా పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేశారు.

పార్టీ కోసం కష్టపడిన బోసురాజు గారిని రాహుల్ గాంధీ గారు గుర్తించారు.వారి నిబద్ధతకు ప్రాధాన్యతనిస్తూ వారిని మంత్రిని చేశారు.నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు ఉంటుందనడానికి బోసురాజు, శ్రీనివాస వర్మ ఒక ఉదాహరణ.మీలో రాజకీయాల్లో రాణించాలని ఉన్నవాళ్లను మీరు ప్రోత్సహించండి..వారికి తప్పకుండా అవకాశం కల్పిస్తామని క్షత్రియ సోదరులకు మాట ఇస్తున్నా.. మీ తరపున తెలంగాణ ప్రభుత్వంలో సలహాదారుగా శ్రీనివాస రాజు ఉన్నారు..మీ సమస్యలను వారి ద్వారా నా దృష్టికి తీసుకురండి..యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కో చైర్మన్ గా శ్రీని రాజును నియమించాం..ఇది క్షత్రియులపై మాకున్న నమ్మకానికి నిదర్శనం..

అల్లూరి సీతారామరాజు, కొమురం భీమ్ స్ఫూర్తితో వేం ప్రజా సమస్యలపై కొట్లాడాం.. హైదరాబాద్ అభివృద్ధిలో క్షత్రియులు కూడా భాగస్వాములే. క్షత్రియులకు తప్పకుండా గుర్తింపు ఉంటుంది. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టాలని రాజులందరికి నేను పిలుపునిస్తున్నా.

.రండి.. ప్రభుత్వం మీకు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంది..క్షత్రియ భవన్ కు కావాల్సిన స్థలం, అవసరమైన సహకారం మా ప్రభుత్వం అందిస్తుంది..." అని సీఎం తెలిపారు.

## తెలంగాణ ఆర్టీసి త్వరలో ఎలక్ట్రిక్ బస్సులు



హైదరాబాద్ ఆగష్టు 18: తెలంగాణ ఆర్టిసి త్వరలో ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశ పెట్టబోతోంది. ముందుగా ఈ ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులను కరీంనగర్-హైదరాబాద్, నిజామాబాద్ -హైదరాబాద్ మార్గాలలో నడపాలని ఆర్టిసి నిర్ణయించింది. ఈ-సూపర్ లగ్జరీ పేరుతో తీసుకు రానున్న ఈ బస్సులు ఇప్పటికే కరీంనగర్ డిపోకు 35, నిజామాబాద్ డిపోకు 13 బస్సులు చేరుకున్నాయి. ఈ బస్సులను ఆర్టిసి ప్రైవేట్ సంస్థ నుండి అద్దెకు తీసుకుంది. అయితే ఇప్పటికే హైదరాబాద్ లో సిటీ బస్సులుగా, హైదరాబాద్-విజయవాడ మధ్య అంతరాష్ట్ర సర్వీసులుగా ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టిసి నడిపిస్తోంది.ఈవన్నీ మెట్రో డీలక్స్ బస్సులు కాగా ప్రస్తుతం సూపర్ లగ్జరీ బస్సులను నడిపించబోతున్నారు. త్వరలోనే ఈ ఎలక్ట్రిక్ బస్సులను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించనున్నారు. ఆర్టిసిలో కాలం చెల్లిన బస్సులు ఎక్కువగా ఉండటంతో వీటి నిర్వహణకే అధికంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. అటు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొత్త బస్సులు కూడా కొనుగోలు చేయలేక పోతోంది. ఈ బస్సుల్లో డ్రైవర్లుగా బస్సు తయారీదారు సిబ్బందే ఉండగా, కండక్టర్లుగా మాత్రం ఆర్టిసి సిబ్బంది ఉంటారు.

## జేఎంఎం ఎమ్మెల్యేలపై బీజేపీ వల..

గొడ్డా జేఎంఎం ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టేందుకు, సమాజాన్ని చీల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఆరోపించారు. జేఎంఎం నేత, మాజీ ముఖ్యమంత్రి చంపై సోరెన్ బీజేపీలో చేరుతారని వార్తలు వస్తున్న నేపథ్యంలో హేమంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. గొడ్డా జిల్లాలో ఒక ప్రభుత్వ కార్యక్రమంలో మాట్లాడిన హేమంత్ సోరెన్.. గిరిజనులు, దళితులు, వెనుకబడివర్గాలు, మైనార్టీల్లో విషం చల్లేందుకు, వారు పరస్పరం కొట్లాడుకునేందుకు గుజరాత్, అసోం, మహారాష్ట్ర నుంచి కొందరు వ్యక్తులను బీజేపీ జార?ండ్‌లో దించిందని ఆరోపించారు. 'సమాజాన్ని వదిలేయండి.. వీళ్లు కుటుంబాలను, పార్టీలను విచ్ఛిన్నం చేసేందుకు పనిచేస్తున్నారు. ఎమ్మెల్యేలను ప్రలోభపెడుతున్నారు. డబ్బు ఎంతటిదంటే.. రాజకీయ నాయకులను ఇక్కడి నుంచి అక్కడికి పంపడానికి ఎంతో సమయం పట్టదు' అని వ్యాఖ్యానించారు. బీజేపీలో చేరుతారని వార్తలు వస్తున్న చంపై సోరెన్ ఆదివారం ఢిల్లీ వెళ్లటాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. కోల్‌కతా నుంచి ఢిల్లీకి చంపై వెళ్లారని ఆయన సన్నిహితుడొకరు తెలిపారు.

## ఆర్ఆర్ఆర్.. అవార్డ్ పాస్!



రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణానికి అడుగులు వేగంగా పడుతున్నాయి. ఈ ప్రాజెక్టును సాధ్యమైనంత తొందరగా పట్టాలెక్కించేందుకు ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) కృషి చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం నిర్మాణానికి సేకరించిన భూములకు పరిహారం చెల్లింపుపై ఎన్‌హెచ్ఏఐ దృష్టి సారించింది. ఇప్పటికే కీలకమైన అటవీ అనుమతుల కోసం కేంద్రానికి దరఖాస్తు చేశారు. త్వరలోనే ఆమోదం రానున్నట్లు సమాచారం.అనంతరం పర్యావరణ అనుమతులకు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. ఈ మధ్యలోనే.. సేకరించిన భూములకు చెల్లించాల్సిన పరిహారాన్ని ఖరారు చేయాలని అధికారులు ఆలోచిస్తున్నారు. తద్వారా అటవీ, పర్యావరణ అనుమతులు రాగానే ఆలస్యం లేకుండా పరిహారం చెల్లించే అవకాశం ఉంటుందని, పనులు వేగంగా పూర్తవుతాయని భావిస్తున్నారు. ఉత్తర భాగం మార్గంలో తీసుకోనున్న అటవీ భూములకు ప్రత్యామ్నాయ భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మహబూబాబాద్ జిల్లాలో కేటాయించింది. ఈ మార్గం నిర్మాణానికి అవసరమైన దాంట్లో 95 శాతం భూసేకరణ పూర్తయింది. దీనివరకు పరిహారం చెల్లింపునకు అవసరమైన 3జీ అవార్డును విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఎన్‌హెచ్ఏఐ సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు తెలిసింది. రాష్ట్రానికి ఆర్ఆర్ఆర్ మంజూరైన తరువాత కొంతకాలానికి రాజకీయ చట్రంలో చిక్కుకుంది. భూ సేకరణ, రైతులకు చెల్లించే పరిహారంలో రాష్ట్ర వాటా జమ, యుటిలిటీస్ చార్జీల చెల్లింపు అంశాలతో ఏళ్ల తరబడి పనుల్లో జాప్యం జరిగింది. అయితే, ప్రభుత్వం మారాక డిసెంబరు నుంచి కదలిక వచ్చింది. కొత్త సర్కారు ఆర్ఆర్ఆర్‌ను ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుగా భావిస్తూ సూపర్ గేమ్ చేంజర్‌గా అభివర్ణించింది.

ఈ క్రమంలోనే ఎన్‌హెచ్ఏఐ కూడా పనులను త్వరితగతిన మొదలుపెట్టేందుకు తీవ్రంగా కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే ఉత్తర భాగం మార్గం కోసం సేకరించిన భూములకు చెల్లించాల్సిన పరిహారం అంశంపై దృష్టిసారించింది. జాతీయ రహదారులకు సేకరించే భూముల విషయంలో మానవీయ కోణంతో వ్యవహరించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం రేవంత్ నిర్దేశించారు.

## మాజీ ముఖ్యమంత్రి భావోద్వేగ ట్వీట్.. ఏం చెప్పారంటే..



తాను బీజేపీలో చేరుతానని వస్తున్న వార్తలను జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి చంపై సోరెన్ ఖండించినప్పటికీ.. ఆయన బీజేపీలో చేరడం ఖాయమని పరోక్షంగా సంకేతాలు ఇస్తున్నారు. ఆదివారం ఢిల్లీకి వచ్చిన చంపై చేసిన ట్వీట్.. ఈ అనుమానాలకు బలం చేకూర్చుతున్నది. ముఖ్యమంత్రిగా ఉన్న కొద్దికాలంలో తాను అనేక అవమానాలకు, ధిక్కారాలకు గురయ్యానని చంపై తన ట్వీట్‌లో తెలిపారు. అనివార్యంగానే తాను ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. పలు అనూహ్య ఘటనల తర్వాత తాను జనవరి 31న ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించానని తెలిపిన చంపై.. 'ముఖ్యమంత్రిగా నా పదవీకాలంలో మొదటి రోజు నుంచీ చివరి రోజు (జూలై 3) వరకూ రాష్ట్రం పట్ల నా బాధ్యతలను పూర్తి అంకిత స్వభావంతో నిర్వర్తించాను. హుల్ దివస్ తర్వాత నా రెండు రోజుల కార్యక్రమాలను పార్టీ నాయకత్వం వాయిదా వేసిందని తెలిసింది.

# జ్ఞానం ముఖ్యం.. అదే పెద్ద సంపద..

**– తెలంగాణ కెరటం దినపత్రిక రెండవ వార్షికోత్సవ కార్యక్రమంలో హైకోర్టు మాజీ జస్టిస్ బీ. చంద్ర కుమార్**









ఖమ్మం ఆగస్టు 18 : జ్ఞానం ముఖ్యం అదే పెద్ద సంపద బడుగు బలహీన వర్గాల వారికి ఇది చాలా అవసరం అని మాజీ జస్టిస్ బీ . చంద్రకుమార్ అన్నారు. ఆదివారం రాత్రి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కార్యాలయంలో " తెలంగాణ కెరటం " తెలుగు దినపత్రిక 2 వ వార్షికోత్స కార్యక్రమం ఉమ్మడి ఖమ్మం జిల్లా ల బ్యూరోలు వెంకట్, రామకృష్ణ ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకమానికి ఆయన హాజరై మాట్లాడారు. నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకెళుతున్న తెలంగాణ కెరటం యాజమాన్యానికి అలాగే ఖమ్మం జిల్లా సిబ్బందికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి వార్షికోత్సవాలు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిలా ఉంటూ ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. ఈ సందర్భంగా రెండు జిల్లాల బ్యూరో ఇన్చార్జిలను జస్టిస్ చంద్రకుమార్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు జ్ఞానాన్ని అర్జించాలని , తమ చదువులను ఎట్టి పరిస్థితులలోనూ అర్ధాంతరంగా వదిలివెయ్యకూడదని సూచించారు. బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన సంఘాలు , చదువులను ఆపకుండా కొనసాగించేందుకు ఈ వర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించాలన్నారు. చదువుతోటే జ్ఞానం వస్తుందని , పేదలకు జ్ఞానమే సంపదతో పాటు ఆయుధం గా ఉ పయోగపడుతుందన్నారు. ఆర్థికలేమితో బాధపడే విద్యార్థులను సంఘాల నాయకులు గుర్తించాలని వారు ఉన్నత చదువులు చదువుకునేందుకు తగిన విధంగా చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక సంస్థలలో పోటీ చేసి సాధికారతను సాధించుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రిజర్వ్ చేసిన స్థానాల లోనే కాకుండా 30 నుంచి 40 శాతం వరకు తమ బలం కలిగిన ప్రతి జనరల్ స్థానానికి కూడా పోటీ చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఆదివాసీలలో కూడా అనేక కులాలు ఉన్నాయని ఆదివాసులు తమ కులాల కారణంగా ద్వేషాన్ని పెంపొందించు కో కూడదని హితవు పలికారు. సోదర భావంతో స్నేహపూరితంగా కలసి మెలసి మెలుగాలని , ప్రభుత్వపరంగా మనకు వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకునే విధంగా సంఘాల నాయకులు పనిచేయాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లోహైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్ తో పాటు ప్రముఖ విద్యావేత్త న్యాయ నిపుణులు మహమ్మద్ అసద్, ఐ ఎన్ టి యు సి నజీర్ అహ్మద్, వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి, రిటైర్డ్ సీఐ పుల్లూరి నాగయ్య, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు భద్రు నాయక్, చైర్మన్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్యవేదిక కో కన్వీనర్ జంగిపల్లి రవికుమార్, రవీందర్ నాయక్ బహుజనముక్తి పార్టీ జిల్లా అధ్యక్షుడు మట్టి ప్రసాద్, జిల్లా కార్యదర్శి నవీన్ నాయక్, గుగులోత్ రవీందర్ నాయక్, సీనియర్ జర్నలిస్ట్ ఎండి షఫీ యు జమ, జర్నలిస్ట్ శ్రీదేవి, దేవుళ్ళ నాగేశ్వరరావు, జర్నలిస్ట్ లు ఉల్లోజు రమేష్, బిజ్జాల భాస్కర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ ఎస్టీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి

**– ఈ డీఎస్సీ నియామకాల్లో నే ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అమలు చేయాలి**

తెలంగాణ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఇటీవల సుప్రీం కోర్టు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అమలు పై సానుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఇదివరకే ప్రభుత్వం ప్రకటించిన నోటిఫికేషన్ల లో కూడా వర్గీకరణ అమలు చేసి నియామకాలు చేపడతాం,అవసరమైతే ఆర్డినెన్సు కూడా తీసుకువస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ విషయమై ఈ రోజు కామారెడ్డి జిల్లా డీఎస్సీ ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు గౌరవ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని,ఈ డీఎస్సీ నియామకాల్లో వర్గీకరణ అమలు చేసి తమకు న్యాయం చేయాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి వినతి పత్రం



ఇవ్వడం జరిగింది

# గంజాయి సాగు చేసిన,రవాణా చేసిన అన్ని

**– మండల పోలీస్ అధికారి ఎస్ఐ వెంకట్ రెడ్డి**




తెలంగాణ కెరటం : కంగ్టి నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 18: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ కంగ్టి మండల ప్రజలకూ ముక్య గమనిక ఎవరైనా గంజాయి సాగు చేసిన, రవాణా చేసినా, ఎవరన్నా అమ్మిన కేసు నమోదు చేసి జైల్ కు పంపించడం జరుగుతోంది మరియు ఎవరన్నా సహకరించిన ప్రభుత్వం నుండి వచ్చే అనీ పథకాలు కూడా కట్ చేయబడును రైతు బంధు, కరెంట్ కనెక్షన్ ,పంట బీమా అన్ని గవర్నమెంట్ పతకాలు నిలిపివేయబడును మరియు జైల్ కు వెళ్తారు మరియు వారి పై ప్రత్యేక నిఘా ఉంచబడును. ఎవరికన్నా ఇన్ఫర్మేషన్ తెలిస్తే పోలీస్ వారికి తెలియజేయాలి వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచబడును.

# ప్రియురాలి మోజులో పడి పని చేస్తున్న సంస్థకే కన్నం వేసిన ప్రబుద్ధుడు




ప్రియురాలితో జాలీగా తిరగాలి.. ఆమె అడిగిన ప్రతీది ఇప్పించాలి.. ఏం అడిగినా కాదు లేదు అనకుండా హ్యాపీగా చూసుకోవాలి.. చాలా మంది ప్రేమికులకు ఇలాంటి కోరికలే ఉంటాయి. అయితే.. ఇవన్నీ జరగాలంటే ఉండాల్సింది గుండె నిండా ప్రేమ మాత్రమే కాదు.. ఆ గుండెను అంటిపెట్టుకుని ఉండే జేబులో దండిగా పైసలుండాలి. గంటలు గంటలు మాట్లాడేందుకు ఫోన్లలో బ్యాలెన్స్ కాదు.. అకౌంట్లలో బ్యాలెన్స్ ఉండాలి. అది లేకనే.. చాలా మంది ప్రేమికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అయితే.. అందరిలా ఇబ్బందులు పడకుండా.. తన ప్రేయసిని హ్యాపీగా చూసుకోవాలని ఓ ప్రేమికుడు గట్టిగానే ప్లాన్ చేశాడు. కానీ.. ఒక్క పనితో అడ్డంగా దొరికిపోయాడు. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని చంద్రనగర్‌కు చెందిన మర్రి లక్ష్మణ్ అనే యువకుడు.. ఏనిమిదేళ్లుగా సిద్ధి వినాయక్ జ్యువెలర్స్ అండ్ ఎక్స్‌పోర్ట్ కంపెనీలో స్టోర్ ఇంఛార్జిగా పనిచేస్తున్నాడు. నమ్మకంగా పని చేస్తుండటంతో.. యజమానికి కూడా లక్ష్మణ్ మీద మంచి అభిప్రాయమే ఏర్పడింది. అయితే.. అంతా సవ్యంగా నడిస్తే జీవితం ఎలా అవుతుంది. అందుకే.. ఈ మధ్యే లక్ష్మణ్‌కి ఓ యువతితో పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారింది. ఇంకేముంది.. ఇద్దరూ చట్టాపట్టాలేసుకుంటూ ప్రేమలో మునిగి తేలుతున్నారు. ఈ క్రమంలోనే.. తన ప్రియురాలికి గిఫ్టులు కొనిచ్చేందుకు, షికార్ల కోసం డబ్బు అవసరం ఉండటంతో.. లక్ష్మణ్ తాను నమ్మకంగా పని చేస్తున్న కంపెనీకే కన్నం పెట్టాడు. చిన్నగా తాను పనిచేస్తున్న కంపెనీలో బంగారం పక్కదారి పట్టించడం మొదలు పెట్టాడు. ఇంతవరకు ఎవరికీ అనుమానం రాకుండా బాగానే కవర్ చేశాడు. కానీ.. 2 నెలలుగా లక్ష్మణ్ డ్యూటీకి రావట్లేదు. దీంతో.. యజమానికి అనుమానం వచ్చింది. ఎక్కడో తేడా కొడుతుండటంతో.. ఆడిట్ నిర్వహించారు. అప్పుడు అసలు విషయం బయటపడింది. 28 తులాల బంగారం మిస్సయినట్లు ఆడిటింగ్‌లో తేలింది. వెంటనే ఆ యాజమాని.. లక్ష్మణ్ మీద పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో.. రంగంలోకి దిగిన పోలీసులు లక్ష్మణ్‌ని అదుపులోకి తీసుకుంది. విచారణలో తానే దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. దొంగిలించిన బంగారాన్ని వివిధ షాపులకు, వ్యక్తులకు అమ్మి తన ప్రేయసితో విహారయాత్రలకు వెళ్లినట్టు చెప్పాడు. అయితే.. నిందితుని దగ్గర మిగిలిన 3 తులాల బంగారంతో పాటు మణప్పురంలో తాకట్టు పెట్టిన డైమండ్ నెక్లెస్‌ను రికవరీ చేసినట్లు పోలీసులు తెలిపారు.

# మల్లికార్జున స్వామి బోనం కోసం జోగు పట్టిన పూజారులు



తెలంగాణ కెరటం ఆగస్టు 18 కౌటాల : శ్రావణమాసం సందర్భంగా కౌటాల మండలం శీర్ష గ్రామంలో ఒగ్గు పూజా రులు మల్లికార్జున స్వామి వారికి బోనం కోసం జోగు పట్టారు.ప్రతీ యేడాది శ్రావణమాసం రెండో ఆదివారం ఒగ్గు పూజారులు అందరు కలిసి ఇంటింటికి వెళ్లి జోగు పట్టి ఆ బియ్యం తో మల్లికార్జున స్వామికి బోనం పోయడంమరుసటి రోజు సోమవారం ఇవే బియ్యం తో శివపార్వతులకు పప్పన్నం అండి సమర్పిస్తారు.ఇందులో ఒగ్గు బీర్ల కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పోలే శ్రీశైలం, మండల అధ్యక్షుడు ఈరు బీరయ్య ,ప్రధాన కార్యదర్శి అడే సింగరి, కళాకారులు పోలే కొమురయ్య, పోలే రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# చౌదర్ పల్లి గ్రామంలో బోరు ప్రారంభోత్సవం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



దుబ్బాక:ఆగస్టు18,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలంలోని చౌదర్ పల్లి గ్రామంలో తాగునీటి సమస్య ఉన్నందున స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఆదివారం రోజున బోర్ వేయడానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లెపు స్వామి , మాజీ సర్పంచ్ కొత్త రామానుజం, జనగామ పరశురాములు, బూర యాదగిరి, చుక్క పరశురాములు, పట్నం కిషన్, శ్రీరాం సాయి, పి నాగరాజు, మగి రాజు, జనగామ కిషన్, పట్నం చందు, బూర పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పక్కన ఆపి ఉన్న కారులో దొంగతనం




చిన్న గ్యాప్ దొరికితే చాలు.. అందినకాడికి దోచేస్తుంటారు చోరకళాకారులు. అలాంటిది.. కారును రోడ్డు పక్కన ఆపేసి.. అందులో లక్షలు లక్షలు పెడితే.. ఊరుకుంటారా..? అదే జరిగింది మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో కూడా. పట్టణంలోని బజార్ ఏరియాలో.. ఆగి ఉన్న కారులో నుంచి గుర్తు తెలియని వ్యక్తులు ఏకంగా 28 లక్షలు మాయం చేశారు. హైదరాబాద్‌కు చెందిన తనిష్క్ ప్లైవుడ్ కంపెనీకి చెందిన ప్రతినిధులు బిల్లుల వసూలు కోసం బెల్లంపల్లికి ఉదయాన్నే వచ్చారు. టిఫిన్ చేయడం కోసమని.. బజార్ ఏరియాలో రోడ్డు పక్కన కారును పార్క్ చేశారు. అయితే.. అప్పటికే వాళ్ల కారులో 28 లక్షల నగదు ఉంది. అయితే.. టిఫిన్ చేసి వచ్చి చూస్తే.. నగదు ఉన్న బ్యాగ్ కనిపించలేదు. కేవలం టిఫిన్ చేసొచ్చే గ్యాప్‌లోనే.. 28 లక్షలున్న బ్యాగ్‌ను దుండగులు చాకచక్యంగా దొంగలు ఎత్తుకెళ్లారు. ఎవరైన చూస్తారన్న భయం కూడా లేకుండా.. ఈ చిన్న గ్యాప్‌లో ఎలా ఎత్తుకెళ్లారన్నది అందరికీ ఆశ్చర్యంగా మారింది. అయితే.. ఈ విషయాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అయితే.. పట్టణంలోని సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించగా.. డబ్బుల బ్యాగుతో బైక్ మీద వెళుతున్న ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన దృశ్యాలు ఏసీపి కార్యాలయం వద్ద సీసీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయి. ఈ దృశ్యాల ఆధారంగా దుండగులను పోలీసులు వెతుకుతున్నారు. ఇక ఈ కేసు వివరాలను డీసీపీ భాస్కర్.. నేరుగా బెల్లంపల్లికి వచ్చి తెలుసుకున్నారు. దొంగతనానికి పాల్పడ్డ నిందితులు శాంతిఖని గని వైపు బైక్‌పై వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. అయితే.. ఆ దుండగులు ఎవరన్నది పోలీసులు చేధిస్తున్నారు. కారులో నగదు ఉందని తెలిసిన వ్యక్తులు ఈ చోరీకి పాల్పడినట్టు తెలుస్తోంది. అయితే.. తెలిసిన వ్యక్తులు చేశారా.. లేదా ప్రొఫెషనల్ దొంగలే చేశారా అన్నది అనుమానంగా మారింది.గతంలోనూ ఆగి ఉన్న కారులో నుంచి డబ్బులు ఎత్తుకెళ్లిన ఘటనలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లాలో ఆగి ఉన్న కారు అద్దాలు పగులగొట్టి 16 లక్షలు ఎత్తుకెళ్లారు గుర్తుతెలియని దుండగులు. ఈ దొంగతనం కూడా కారు పార్క్ చేసిన 40 నిమిషాల వ్యవధిలోనే జరగటం గమనార్హం.

# బంపర్ ఆఫర్ ప్రకటించిన స్మితా సబర్వాల్

ఇటీవల సోషల్ మీడియాలో తమ పోస్టులతో చిన్న సైజు తుపాను పుట్టించిన సీనియర్ ఐఏఎస్, తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ మెంబర్ స్మితా సబర్వాల్.. ఇప్పుడు ఇంట్రెసింగ్ ప్రకటన చేశారు. ఒక్క ఐడియా ఇవ్వండి.. లక్ష రూపాయలు గెలుచుకోండి అంటూ అదిరిపోయే బంపర్ ఆఫర్ ఇచ్చారు. అయితే.. ఆ ఐడియా దేని గురించే కదా మీ డౌట్. అక్కడికే వస్తున్నా.. అటు అప్పుల భారంతో.. ఇటు సంక్షేమ పథకాల అమలుతో.. తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర ఆర్థిక భారం పడుతున్న సంగతి తెలిసిందే. ఎంత కష్టమైనా సరే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్కొక్క హామీని అమలు చేస్తూ వస్తోందని.. ప్రభుత్వ పెద్దలు పదే పదే చెప్తున్నారు కూడా. ఈ నేపథ్యంలోనే.. తెలంగాణ ప్రభుత్వానికి పట్టణాలతో పాటు గ్రామాల నుంచి ఆదాయం సృష్టించే ఇన్నోవేషన్ ఐడియాలను.. నెటిజన్ల నుంచి ఆహ్వానించారు స్మితా సబర్వాల్. తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ ఆధ్వర్యంలో ఐడియాథాన్ పేరుతో ఈ ప్రకటన చేశారు. ప్రభుత్వం అమలు చేసే విధానాలతో పాటు.. నెటిజన్లు, సీనియర్ సిటిజన్లు, మాజీ అధికారులు ఇలా ఎవరైనా ప్రభుత్వానికి ఆదాయం సృష్టించే మార్గాల గురించి అదిరిపోయే ఐడియా ఇవ్వాలని కోరారు. అయితే.. ఆ ఐడియా ఏం ఫ్రీగా తీసుకోరంట.. మంచి ఐడియా ఇస్తే.. అందుకు రివార్డుగా లక్ష రూపాయలు ఇవ్వనున్నట్టు స్మితా సబర్వాల్ ప్రకటించారు. అయితే.. ఐడియా అంటే ఏదో తొచింది కామెంట్ బాక్సులో పెట్టటం కాదండోయ్.. తమ విజన్‌ను పూర్తిగా ప్రభుత్వానికి వివరించాల్సి ఉంటుంది. ఇందుకోసం దరఖాస్తు చేయడానికి 2024 సెప్టెంబర్ 30 చివరి తేదీగా ప్రకటించారు. పూర్తి వివరాల కోసం.. ను కూడా సంప్రదించొచ్చని స్మితా సబర్వాల్ పేర్కొన్నారు. ఈ అరుదైన అవకాశాన్ని అస్సలు మిస్సవ్వొద్దు అని కూడా చెప్పారు స్మితా సబర్వాల్. కొత్త ఆర్థిక సంవత్సరం (2024-25)లో పన్నులు, ఇతర మార్గాల్లో ఆదాయం భారీగా పెంచాలని.. రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని శాఖలను ఆదేశించింది. వాహనాలు, మద్యం వినియోగం పెరిగినా.. ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో పెరగకపోవటం గమనార్హం. జీఎస్టీ, రిజిస్ట్రేషన్లపై వచ్చే ఆదాయం స్వల్పంగా పెరిగినప్పటికీ.. బడ్జెట్ లక్ష్యాలు మాత్రం నెరవేరలేదని తెలుస్తోంది. దీంతో ప్రభుత్వం ఆదాయ మార్గాలను అన్వేషిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రెటరీ స్మితా సబర్వాల్ చేసిన ప్రకటన ఇప్పుడు సర్వత్రా ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు రవాణా శాఖ ద్వారా ఆదాయాన్ని భారీగా పెంచుకోవడంపై ప్రభుత్వం దృష్టి సారించిట్టు తెలుస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.8,478 కోట్ల భారీ రాబడి లక్ష్యాన్ని రవాణా శాఖకు నిర్దేశించింది. ఈ శాఖ రాబడిని ఇతర దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే.. తెలంగాణ నాలుగో స్థానంలో ఉండటం గమనార్హం. ఈ క్రమంలో మిగతా రాష్ట్రాల్లో పాటిస్తున్న మార్గాలను అధ్యయనం చేసి.. తెలంగాణలోనూ ఆదాయాన్ని పెంచడానికి ఉత్తమ విధానాలను అమలు చేయాలని రవాణా శాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించినట్టు సమాచారం.

# రవీంద్రభారతిలో సర్వాయిపాపన్న 374 వ జయంతి వేడుకలు




కరీంనగర్ జిల్లాలోని సైదాపూర్ మండలంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సొంత గ్రామమైన.. సర్వాయిపేట రూపురేఖలు మారబోతున్నాయి. సర్వాయిపేటను పర్యాటక క్షేత్రంగా మార్చేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఈ మేరకు.. మొదటి దశలోనే.. ఏకంగా 4.70 కోట్లు మంజూరు చేసింది. సర్వాయిపేట్ కోట అభివృద్ధితో పాటు సర్వాయిపేట నుంచి కిలాష్ పూర్ కోట వరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉన్న ప్రాంతాలన్నింటినీ పర్యాటక క్షేత్రాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి వేడుకలు రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. సర్దార్ సర్వాయి పాపన్న జీవితం ఇందిరమ్మ రాజ్యానికి ఆదర్శమని చెప్పుకొచ్చారు. పాపన్న జయంతి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం బలహీనవర్గాల పట్ల రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. బలహీన వర్గాలకు స్ఫూర్తినిచ్చేలా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో బలహీన వర్గాలకు పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయించి కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతున్నామని భట్టి పేర్కొన్నారు. హక్కులు, కోర్టులు, చట్టాలు లేని సమయంలోనే సర్వాయి పాపన్న ఎన్నో విజయాలు సాధించి.. అందరికీ ఓ స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. పాపన్న జీవిత చరిత్రను ప్రచారం చేయడానికి నిధుల కొరత లేదని.. బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రణాళికలు రూపొందిస్తే వాటిని ఆమోదిస్తామన్నారు. హైదరాబాద్ నగర నడిబొడ్డులో సర్వాయి పాపన్న విగ్రహం ఉండాలని పెద్దలు కోరుతున్నారని.. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆ బాధ్యతను అప్పగిస్తున్నామని తెలిపారు. స్థలం గుర్తింపు, ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేసి తీసుకు వస్తే ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉ ందని ప్రకటించారు. అనంతరం మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్.. సర్వాయి పేట గ్రామాభివృద్ధికి నిధుల విడుదలకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ధన్యవాదాలు తెలిపారు. సర్వాయి పాపన్న గౌడ్ నడియాడిన ప్రాంతాలను టూరిజంగా అభివృద్ధి చేసుకుంటే దేశ విదేశాలకు కూడా ఆయన జీవిత చరిత్ర తెలుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నేటి యువతకు సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర స్ఫూర్తి దాయకంగా ఉంటూ ఆ ప్రాంతాలు టూరిజంగా మరింత అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బెజ్జంకి మండల వ్యాప్తంగా ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు




తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగస్టు 18: బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతిని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా బెజ్జంకి, బేగంపేట, కల్లేపెల్లి, గుండారం, దాచారం, గుగ్గిళ్ల, గాగిల్లాపూర్, తోటపెల్లి, లక్ష్మీపూర్, చీలాపూర్, రేగులపల్లి తదితర గ్రామాలలో గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బెజ్జంకి మండల కేంద్రంలో లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ఇటీవల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ పురస్కారం పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్ కు గౌడ సంఘాల నాయకులు ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గౌడ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, సభ్యులు, గౌడ యువజన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్.కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు గైని భారతి .కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తుంది



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18: కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు గైని భారతి రాజీనామా చేసే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి రెండు లక్షల వరకు కొంతమందికే రుణమాఫీ వచ్చిందనికొంతమందికి రుణమాఫీ రాలేదని దానికి సాంకేతిక బాధ్యత వహిస్తూ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు గైని భారతి.రాజీనామాచేసే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం ఆమె కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తారో లేదో అనేది సందిగ్ధంలో నెలకొంది. ఆమె రాజీనామా చేస్తే కాంగ్రెస్ పార్టీకి నష్టమా లేదా అనేది చర్చనీయంగా మారింది. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపి ఎంపీ బీబీ పాటిల్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలోకి చేరుతారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# భూంపల్లిలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

-సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళుర్పించిన
-దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి
-బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్




దుబ్బాక:ఆగస్టు18,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళుర్పించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశంలోనే తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యొక్క ఆశ సాధనకు బహుజనులు, దళితులు పీడిత వర్గాలు పోరాడి సాధించాలని బహుజనుల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిటీ చైర్మన్ బక్కి వెంకటయ్య,వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కైలాస్,మాజీ జెడ్పిటిసి కడతల రవీందర్ రెడ్డి,బీఆర్ఎస్ అక్బర్ పేట భూంపల్లి మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండవెల్లి ఎల్లారెడ్డి,కిషన్ రెడ్డి,పంజాల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపూరి శేఖర్ గౌడ్,సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, బాలా గౌడ్, పాపని సురేష్ గౌడ్,పడాల నరేష్,వేముల సుధీర్, మహేందర్ గౌడ్,దుబ్బ రాజా గౌడ్, శ్రీనివాస్ గౌడ్ సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా సలహాదారులు షబ్బీర్ అలీ ఎంపీ సురేష్ షట్కర్ పాల్గొన్నారు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా.. ఆ మహనీయుడికి ఘన నివాళుస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్,మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు, మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు




ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా 258 రీజినల్ చైర్మన్ సురేందర్ గౌడ్ మాట్లాడుతు మొట్టమొదటి బహుజన గౌడ నాయకుడు,వీరుడు,చక్రవర్తి, బహుజన సింహం గోల్కొండను ఏలిన మహారాజు శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఎంతోమందికి ఆదర్శనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా 258 రీజినల్ చైర్మన్ తాళ్లపెల్లి సురేందర్ గౌడ్, ధర్మారం క్లబ్ అధ్యక్షులు మామిడి శెట్టి శ్రీనివాస్, క్లబ్బు గౌరవ సభ్యులు తోడేటి సతీష్ గౌడ్,గౌడసంఘం అధ్యక్షులు పాలకుర్తి రాజేశం గౌడ్, ఎరుకల ఎల్లయ్య గౌడ్, గాజుల చంద్రయ్య గౌడ్, తోడేటి తిరుపతి గౌడ్, రవి గౌడ్, గుర్రం సతీష్ గౌడ్, పాలకుర్తి వెంకటేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కెరటం ఆగష్టు 18 దర్మపురి నియ్మెజక వర్గ ప్రతినిది జగిత్యాల జిల్లా దర్మపురి నియ్మెజక వర్గం ధర్మారం మండల కేంద్రంలోని గౌడ సంఘానికి చెందిన రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 378వ,జయంతి వేడుకలు నిర్వహించారు.

# వెన్నుచూపని వీరుడు సర్వాయి పాపన్న.



తెలంగాణ కెరటం ఆగస్టు 18 కౌటాల : గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ బహుజన ఆత్మ గౌరవానికి, ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి చరిత్రలో నిలిచి కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలు రాజ్యాధికారంలో భాగ స్వామ్యం కావాలని సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పోరాడిన పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకల సందర్భంగా మండలం లోని గౌడ సంఘం సభ్యులు వారికి ఘన నివాళి అర్పించారు.

## నారాయణఖేడ్ :ప్రశాంతంగా పద్మశాలి రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలు



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 19 ) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి అధ్యక్ష ఎన్నికలు ఆదివారం నారాయణఖేడ్ పట్టణంలోని మార్కండేయ భవన్లో ప్రశాంతంగా కొనసాగాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమై ఓటింగ్లో పద్మశాలి ఓటర్ల తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొదటిసారి రాష్ట్ర స్థాయిలో ఒక కుల సంఘానికి ప్రజాస్వామ్య పద్ధతి ద్వారా ఓటింగ్ జరగడం చారిత్రాత్మకమని పద్మశాలి బాధితులు తెలిపారు. కార్యక్రమంలో అనంతం,నరసింహులు,శ్రీనివాస్, పద్మశాలు లు ఉన్నారు

## పిట్లంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 18 పిట్లం మండల కేంద్రంలో ఆదివారం నాడు పోలీస్ స్టేషన్ ఎదురుగా నెహ్రూ విగ్రహం వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పిట్లం గౌడ సంఘం అధ్యక్షులు సాయ గౌడ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన సేవలను అయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు రాఘవేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ ,సుదర్శన్ గౌడ్, దత్త గౌడ్, బాబా గౌడ్, రవి గౌడ్, జ్యోతి గౌడ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 18:మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలం కూచన్ పల్లి గ్రామానికి చెందిన వీరప్పగారి వెంకాగౌడ్ – రాణి గార్ల దంపతుల కుమారుడు సతీష్ గౌడ్ – మానస ల వివాహానికి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గారితో పాటు హవేలీ ఘనపూర్ మాజీ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి,మాజీ సర్పంచులు దేవా గౌడ్, లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకుడు గోపాల్ రావు, నాయకుడు రఘురెడ్డి,బయన్న,యువనాయకులు సతీష్ చంద్రరాజ్,యాదగిరి తదితరులు ఉన్నారు.

## చేర్యాలలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 18: బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలు కొమురవెల్లి మండల కేంద్రంతో పాటు రాంసాగర్ తదితర గ్రామాల్లో ఆదివారం ఘనంగా జరుగగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మండల అధ్యక్షుడు రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి నర్సిములు గౌడ్, యూత్ అధ్యక్షుడు నరేష్ గౌడ్ లు మాట్లాడుతూ మొఘల్ వారిపై పోరాడిన శివాజీ మాదిరిగా పాపన్న గౌడ్ పోరాటాలు చేసాడని అన్నారు.పాపన్న ఆశయ సాధన కోసం అందరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణుమూర్తి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వేంకటేశగౌడ్,శ్రీకాంత్ గౌడ్, నర్సిములు గౌడ్, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు కృషి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ, తెలిపారు




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18: కామారెడ్డి కలెక్టరేట్ లో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. పాపన్న గౌడ్ చరిత్రను పాఠ్యపుస్తకాలలో రూపొందించే విధంగా ముఖ్యమంత్రితో చర్చిస్తానని చెప్పారు. కల్లుగీత కార్మికులకు చెట్లు ఎక్కడానికి రాష్ట్ర ప్రభుత్వం సేఫ్టీ మోపు అనే యంత్రాన్ని అందించడానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాహసాన్ని, పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. మొగులాయి దౌర్జన్యాన్ని ఎదిరించి తెలంగాణ ప్రాంతానికి న్యాయం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు రమేష్ గౌడ్, ప్రతినిధులు రాజా గౌడ్ ,హరికిషన్ గౌడ్, సాయిరాం గౌడ్, బాలా అర్జున్ గౌడ్, మొగుళ్ల దశ గౌడ్, అమర్ గౌడ్, బీసీ సంఘాల నాయకులు మల్లయ్య ,శివరాములు, నాగరాజు, పోచవ్వ, మంజుల పాల్గొన్నారు....

# తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి,ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

-ప్రభుత్వం గౌడ కులస్తులు అభివృద్ధికి కట్టుబడి ఉంది: ప్రభుత్వ విప్ అడ్లూరి



తెలంగాణ కెరటం ఆగష్టు 18 దర్మపురి నియ్మెజక వర్గ ప్రతినిది జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణం,మరియు గొల్లపెల్లి మండలం చిల్వకోడూర్ ఎండపెల్లి మండలం గుల్లకోటలోని స్థానిక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద ఆదివారం రోజున గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివళులర్పించారు.ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళు లర్పిస్తున్నమని,తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని, రాజకీయ,సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో ఎప్పటికీ నిలిచి ఉంటుందని,ఈ సందర్భంగా గౌడ సంఘం పెద్దలు కుల సంఘ భవనం మరియు ఎల్లమ్మ తల్లి దేవాలయం వంటి కొన్ని అంశాలను నా దృష్టికి తీసుకురావడం జరిగిందని,త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని ప్రభుత్వం కూడా గౌడ కులస్తులు అభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలిపారు..ఈ కార్యక్రమంలో డిసిజిబి బ్యాక్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి దర్మపురి మున్సిపాల్ చైర్మన్ సంగి సత్తమ్మ కాంగ్రెష్ పార్టి నాయకులు సంగనబట్ల దినేష్ రామన్న గొల్లపెల్లి కాంగ్రెష్ పార్టి అధ్యక్షులు నిషాంత్ రెడ్డి ఎల్లగౌడ్ కస్తూరి శ్రీనువాస్ లింగాల హరీష్ గౌడ్ తిమ్మపూర్ మాజీ సర్పంచ్ శంకర్ జిల్లా కాంగ్రెష్ పార్టి నాయకులు లక్ష్మన్ ప్రజా ప్రతినిదులు,గౌడ కుల సంఘ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దుబ్బాకలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

-దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్
-చెన్నై భూపాల్ గౌడ్



దుబ్బాక:ఆగస్టు18,(తెలంగాణ కెరటం) తెలంగాణ ధీరత్వానికి ప్రతీక బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం సిఎస్ఆర్ క్యాంప్ ఆఫీసులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా 374 వ జయంతి వేడుకలను నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ, దేశంలోనే తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ని తెలిపారు. బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యొక్క ఆశ సాధనకు బహుజనులు, దళితులు, పీడిత వర్గాలు పోరాడి సాధించాలని, బహుజనుల అభ్యున్నతికి కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటిసి అబ్బుల ఉమారాణి బాలా గౌడ్, తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్, దుబ్బాక మున్సిపాలిటీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్ణంపల్లి రమేష్ గౌడ్, ఐరేని శివరాజం గౌడ్, నస్కంటి నరసింహులు గౌడ్, నర్సా గౌడ్, మహేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట మున్సిపాలిటీ 11, 12 వార్డుల్లో కమిషన్ల కోసం కాంట్రాక్ట్ తో కుమ్మకు.

-అవార్డు ప్రజల ఆరోపణ.




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 18: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ 12 వార్డ్ మరియు 11వవార్డ్ పరిధిలో కమిషన్ల కోసం కాంట్రాక్టర్ తో కుమ్మక్కై ప్రజా అవసరాలను గాలికి వదిలివేసిన గత ప్రభుత్వం,గత ప్రభుత్వం చేసిన తప్పిదం వల్ల పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మసీదు రోడ్డు నుంచి మహంకాళి స్ట్రీట్ లో నుంచి మొదలుపెడితే అక్కల బస్తి వరకు డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేదు, పైనుంచి మొత్తం డ్రైనేజీ వాటర్ అక్కల బస్తికి వస్తుంది మల్లెచెరువులోకి వెళ్లే డ్రైనేజీ లింక్ ను మూసివేసి, హనుమాన్ చెరువులోకి వెళ్లే డ్రైనేజీలోకి కలపడం వల్ల వర్షాలు పడ్డ ప్రతి సారి ఇలా జరుగుతుంది. హనుమాన్ చెరువులోకి వెళ్లే డ్రైనేజీ లింక్ కొత్తగా నిర్మించినది ఎక్కువ హైట్ ఉండడం వల్ల అక్కల బస్తి లో నిరు స్టోరేజ్ అవుతుంది. మరియు అక్కల బస్తిలోకి వెళ్లే రోడ్డులో ఇష్టరాజంగా రోడ్డు మధ్యలో మ్యాన్ హోల్ నిర్మించడం జరిగింది వీటి వాళ్ళ బస్తి లోని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున ప్రస్తుతం ఉన్న అధికార పార్టీ నాయకులు ఈ సమస్య పరిష్కారం దిశగా ఆలోచించాలని కోరుతున్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలి.

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**






తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 18: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ హాలులో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితము అందరికీ ఆదర్శమని , వారి ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల జీవిత చరిత్ర పోరాటపటిమా నాయకత్వ లక్షణాలు నేటి యువతరానికి అవగతం కావాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు సర్దార్ పాపన్న గౌడ్ పేద కుటుంబంలో పుట్టి గొప్ప నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని ప్రజలను పీడిస్తున్న జమీందారుల నుంచి విముక్తి కలిగించారన్నారు మహనీయుల ఆశయాలను స్మరించుకుంటూ మంచి సమాజ నిర్మాణానికి పాటుపడాలని ఈ సందర్భంగా తెలిపారు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మహనీయుల చరిత్రను నేటి సమాజానికి తెలియజెప్పడం జరుగుతుందన్నారు అంతకుముందు మెదక్ పట్టణంలో రేణుకా మాత ఆలయం స్టాట్యూ దగ్గర సంబంధిత గౌడ సంఘం నాయకులకు లతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగరాజుగౌడ్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ గౌడ్ సంఘం అధ్యక్షుడు కృష్ణ గౌడ్, కౌన్సిలర్స్ లక్ష్మీనారాయణ గౌడ్, శ్రీనివాస్, ముత్యం గౌడ్, మాజీ కౌన్సిలర్ శేఖర్ గౌడ్,బీసీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు,గిరిజన సంక్షేమ శాఖ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మెదక్ ఇందిరా గాంధీ స్టేడియంలో రెండు రోజులపాటు నిర్వహించిన రాష్ట్ర స్థాయి 10వ తరగతి పోటీలు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 18: మెదక్ జిల్లా కేంద్రంలోని ఇంద్ర గాంధీ స్టేడియంలో రెండు రోజుల పాటూ నిర్వహించిన రాష్ట్ర స్థాయి పదవ అథ్లెటిక్స్ పోటీలు ఆదివారం రెండవరోజు జరిగిన పోటీల్లో విజేతలకు అథ్లెటిక్స్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్, పిఆర్టియు మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ , పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మల్లారెడ్డి బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో 2060 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు దేవేందర్ రెడ్డి ,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పేరిట రైతులను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి**



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగస్టు 18 : రైతులను నమ్మించి, అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 2,00,000 లక్షల రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిరసనగా ఆదివారం రోజున బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ టూ హైదరాబాద్ జాతీయ రహదారి పై, బెజ్జంకి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రుణమాఫీ కాని రైతులతో తోటపల్లి స్టేజి వద్ద రాస్తారోకో నిర్వహించడం జరిగింది. రైతుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఈ దొంగ ప్రభుత్వం, అబద్దపు ప్రకటలు చేసే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ కు రోజులు దగ్గర పడ్డాయని, రానున్న రోజులలో రైతులు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాస్తారోకో చేయడం వల్ల రోడ్డు పై వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు జోక్యం చేసుకొని సర్దిచెప్పి, ఆందోళనను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద ఘనంగా జయంతి.







తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 18: మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మెట్టు గంగారం ఆధ్వర్యంలో రామాయంపేటలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో ఉన్నటువంటి. బహుజన యుద్ధ నౌక సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద జయంతి సందర్భంగా పూలమాలతో నివాళులర్పించడం జరిగింది.వందల ఏళ్ల క్రితం బహుజన చక్రవర్తి అయినటువంటి సర్దార్ సర్వాయి పాపన్న మొగుల రాజ్యాన్ని అంతమొందించి పరిపాలించినటువంటి సర్దార్ సర్వాయి పాపన్న బహుజన వీరుడని తెలియజేస్తున్నాను సర్దార్ సర్వాయి పాపన్న పోరాట ఫలితాన్ని బహుజన వాదులందరూ అందిపుచ్చుకొని ముందుకెళ్లి బీసీల రాజ్యం స్థాపించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కోనాపురం వెంకటి, రామయంపేట పట్టణ అధ్యక్షుడు రెడ్డిమైన నరేష్, అదే విధంగా సాగర సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్, బీసీ నాయకుడు, చిలక వెంకటేశం,రామాయంపేట మండల యువజన విభాగం అధ్యక్షుడు అల్లాడి వెంకటేశం,వినయ్ సాగర్, బీసీ నాయకుడు శంకర్ గౌడ్, స్వామి గౌడ్,ఎల్లాగౌడ్, రమేష్ గౌడ్, కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వికలాంగుల సంఘం నాయకుడు కుమ్మరి కుమార్, ధర్మారం శ్రీశైలమ్ తదితర కుల సంఘాలు పాల్గొన్నారు.

## నూతన వధువు వదలను ఆశీర్వదించిన బుయ్యని మనోహర్ రెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 19 మన్నెగూడలోని వేద కన్వెన్షన్ లో జరిగిన రంగారెడ్డి జిల్లా ఆంధ్రప్రభ రిపోర్టర్ జైపాల్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని, శుభాకాంక్షలు తెలిపిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి బోయిన్ పల్లి లోని తెలంగాణ గార్డెన్స్ లో జరిగిన పగిడ్యాల్ గ్రామ వాస్తవ్యులు సుధాకర్ రెడ్డి కూతురి వివాహ వేడుకలో పాల్గొని, శుభాకాంక్షలు తెలిపిన బుయ్యని శివ కుమార్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు...

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,18 : కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న 374,వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హాజరై సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల గౌడ సంఘం మండల అధ్యక్షులు బోల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, సర్వాయి పాపన్న కమిటి అధ్యక్షుడు బొల్లపెల్లి రాజలింగం గౌడ్, దికొండ రాజనర్సయ్య, గాడిపెల్లి అంజయ్య, గౌడ సంఘం క్యాషియర్, బొల్లెపల్లి భాస్కర్ గౌడ్, దీకొండ నారాయణ, కోల తిరుపతి గౌడ్, బండి ప్రభాత్, మల్యాల బుచ్చి లింగం, తదితర గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి సంస్మరణ సభలో పాల్గొన్న డాక్టర్ అనురాధ.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 18): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని లోటస్ బంక్వేట్ హాల్లోని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలోని ఆదివారం కీర్తిశేషులు జి .శ్రీనివాసులు (టీచర్) సంస్కరణ సభలో డాక్టర్ వంశీకృష్ణ సతీమణి సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ పాల్గొన్నారు. ఉపాధ్యాయ సంఘంలో తాను కూడా భాగ్య స్వామిని అవుతానని తనవంతుగా 5.000 రూపాయలు సహాయం చేసిన అనంతరం చనిపోయిన ఉపాధ్యాయిని కుటుంబ సభ్యులను పరామర్శించి డాక్టర్ అనురాధ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు, పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించినసర్దార్



తెలంగాణ కెరటం మెదక్ జిల్లా ప్రతినిధి: నర్సాపూర్ పట్టణంలో తెలంగాణ తొలిరాజు సర్ధార్ పాల్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాల్లో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని, సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. కుల,మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శం.

**-కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి.**





తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 18) సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి లు అన్నారు.నేటి సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 374వ జయంతి సందర్భంగా ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నాగర్ కర్నూల్ పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి లు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాటి పాలకుల అరాచకాలను అణిచి వేసేందుకు పుట్టిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మహనీయులు ఏ ఒక్క కులం కోసం కాకుండా అందరి కోసం పాటుపడ్డారని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆనాటి పాలకుల అరాచకాలను అణిచివేసి అణగారిన వర్గాల పేదల కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడారని గుర్తు చేశారు. అన్నివర్గాల వారు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని, ప్రజాస్వామిక స్ఫూర్తితో పోరాడడం గొప్ప విషయమని కొనియాడారు. ప్రతిఒక్కరూ వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నను జీవితాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పనిచేసిన మహనీయుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సైతం ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌడ్ అన్నల రక్షణ కోసం కాటమయ్య రక్షణ కిట్లను ప్రభుత్వం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఖాజా నిజం అలీ, అఫ్సర్, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్రావు, సహాయ బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీరాములు, జిల్లా గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ప్రసాద్ గౌడ్, నారాయణ గౌడ్ వెంకటయ్య గౌడ్, శివయ్య గౌడ్, సంజీవ్ గౌడ్, నేతాజీ గౌడ్, వీరేందర్ గౌడ్, హరీష్ గౌడ్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రాష్ట్ర నాయకుడు జట్టి ధర్మరాజు, గౌడ్ అన్నల సంఘ నాయకులు బీసీ వెల్ఫేర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'స్టార్ హాస్పిటల్' ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన





తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,18 : జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మండలంలోని కల్లెడ గ్రామంలో ఆదివారం చిన్న పిల్లల ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కల్లెడ గ్రామంలో విజ్ఞాన్ స్కూల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో డాక్టర్ కే.ప్రశాంత్ రెడ్డి పద్దెనిమిది సంవత్సరాల లోపు పిల్లలందరికీ రోగనిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. చిన్న పిల్లల ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు గుండారపు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణంలో అనేక మార్పులతో పిల్లలకు వస్తున్న సీజనల్ విష జ్వరాలు గుర్తించి, వారికి ముందస్తు చికిత్స చేశామని, ఈ శిబిరం అనేక మంది పిల్లలకు ఎంతగానో ఉపయోగపడిందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో రోగ నిర్ధారణ, చికిత్సతో పాటు మందులను ఉచితంగా పంపిణీ చేశామని శ్రీనివాస్ తెలిపారు. ఇక ముందు కూడా ఇతర గ్రామాల్లో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని శ్రీనివాస్ వెల్లడించారు. దాదాపు 100 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. ఆస్పత్రి నిర్వాహకులను గ్రామస్తులు, పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అంకతి మొగిలి, సామ తిరుపతి రెడ్డి, మంచాల గంగన్న, మంచాల శ్రీనివాస్, పెద్ద గంగన్న, మల్లెల మొగిలి, చిరుత రాజేశం, బొంకూరి నారాయణ, అడ్వకేట్ లక్ష్మీనారాయణ, పాఠశాల కరస్పాండెంట్ ఎం.రవీందర్ రావు, గ్రామ పంచాయతీ కారోబార్ సురేందర్, ఆసుపత్రి సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374జయంతి.

**-తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అధ్యక్షుడు టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పల్లె పల్లె లక్ష్మణరావు గౌడ్.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిది ఆగస్టు 18: బహుజన చక్రవర్తి శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 374 జయంతి సందర్భంగా ఓల్డ్ అల్వాల్ చౌరస్తా ఇందిరాగాంధీ స్టాచు వద్దనున్న పాపన్న గౌడ్ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పల్లె లక్ష్మణరావు గౌడ్ తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి సాయిరాం గౌడ్ మరియు ఓల్డ్ ఆల్వాల్ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ అధ్యక్షుడు వి నాగేశ్వరరావు, ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ రెడ్డి, సిఎల్ యాదగిరి,సూర్య కిరణ్, రాజసింహారెడ్డి, కేబుల్ శేఖర్, లావణ్య, శ్రీశైలం యాదవ్, కృష్ణ గౌడ్, నరేష్, సదానంద్, రాజయ్య,లక్ష్మీ, సుధాకర్ రెడ్డి,మధుకర్, నజీర్, వెంకన్న,వెంకటరావు, మధు,మూర్తి, ఎల్లమయ్య, శరత్, దినేష్ ,శ్రీను,రామచందర్, నగేశ్ గౌడ్, పాల్గొని ఘనంగా నివాళులు అర్పించిరి ఈ సందర్భంగా సిఎల్ యాదగిరి సర్వాయి పాపన్న గౌడ్ గురించి ఉపన్యాసించి నినాదాలు ఇచ్చిరి 12 మంది సైనికులతో ప్రారంభించి 12,000 మంది సైనికులతో 30 సంవత్సరాల పోరాటం చేసి ఢిల్లీని గడగడ లాడించి గోల్కొండ ను కైవసం చేసుకుని పాలించిన మొట్టమొదటి గౌడ సంఘం వ్యక్తిగా భారతదేశంలో పేరు పొందిన గొప్ప వ్యక్తి అని నాగేశ్వరరావు అభివర్ణించారు.

## పిట్లంలో అంబరాన్ని అంటిన భారడి పోచమ్మ బోనాల పండుగ







తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిది ఆగస్టు 18. కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో శ్రావణమాసం సందర్భంగా ఆదివారం నాడు బారెడి పోచమ్మ బోనాలు పండుగ అంబరాన్ని తాకిన విధంగా ఘనంగా జరిగాయి. గ్రామంలో అధిక సంఖ్యలో మహిళలు బోనాలు ఎత్తుకొని బారెడి పోచమ్మ పాటలు పాడుతూ, డిజె సౌండ్ తో నృత్యాలు చేస్తూ అందరిని అలరించాయి. ఆడపడుచులు మహిళలు బాలికలు బారెడి పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని బారెడి పోచమ్మ పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

## భారీ వర్షానికి ఇల్లు కూలిపోయిన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నేతలు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 18):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కుటుంబానికి ధైర్యం చెప్పిన బల్మూర్ మండలం అనంతవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఎండి జహంగీర్ గారి ఇల్లు ఈ మధ్యకాలంలో కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలిపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న ఎండి జాహంగీర్ను ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామానికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకుంటానని.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు అందించే విధంగా చూస్తానని అన్నారు ఈ విషయాన్ని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సాయం అదే విధంగా చూస్తానని ధైర్యం చెప్పే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంతరం మాజీ సర్పంచి నర్సింగరావు,బల్మూరు మాజీ ఎంపీటీసీ ఖదీర్ , బల్మూర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ , బల్మూర్ మండల్ యూత్ కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు మరియు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, సీనియర్ సీనియర్ నాయకులు వెంకటస్వామి,శ్రీశైలం, పాల్గొన్నారు.

## క్లాసిక్ ఫాంక్షన్ హాల్ లో కాంగ్రెస్ సన్మాన సభలోముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్...






తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18:ఎంపీగా గెలిచి నా తర్వాత మొదటిసారి కామారెడ్డికి వచ్చిన సురేష్ షెట్కార్ ను ఘనంగా సన్మానించిన క్లాసిక్ ఫాంక్షన్ హాల్ లో కాంగ్రెస్ సన్మాన సభలోముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీషబ్బీర్ జహీరాబాద్ ఎంపీగా గెలిచిన సురేష్ షెట్కార్.ని ఘనంగా సన్మానించారు ఎంపీగా మొదటిసారి కామారెడ్డికి వచ్చిన సురేష్ షెట్కార్ ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు షబ్బీర్ అలీ కామెంట్స్... ఆడవాళ్ళకు బ్రేక్ డాన్స్ చేయిస్తా అన్న వారికి బుద్ది చెబుతాం. మాఅక్క చెల్లెళ్ళ గురించి తప్పుగా మాట్లాడితే ఊరుకోం 200 యూనిట్స్ కరెంటు కొన్ని చోట్ల పొరపాట్లు జరుగుతున్నాయి..దానిని టీఆర్ఎస్ వాళ్ళు పెద్దగా చేసి చూపిస్తున్నారు అధికారులు వాటిని సరి చేస్తున్నారు. రుణమాఫీ కొందరికి చిన్న చిన్న పొరపాటుల వల్ల అందలేదు...అందరికీ మాఫీ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రతి కలెక్టర్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ పెట్టి వారి సమస్యలను తీరుస్తూ వారికి రుణమాఫీ అందిస్తున్నాం జిల్లాలో రుణమాఫీ కోసం 90 వేల దరఖాస్తులు వస్తే 6 వేల దరఖాస్తులు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయి అందులో 2వేల దరఖాస్తులు ఆధార్ కార్డులో ఉన్న పొరపాట్ల వల్ల ఆగి ఉన్నాయి అందరికీ మాఫీ అయ్యేలా కమిటీని వేస్తున్నము. 10 సం అధికారంలో ఉ ండి రుణమాఫీ గురించి మాట్లాడని కేసీఆర్, కేటీఆర్ లు. హరీష్ రావు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా అన్నాడు, రుణమాఫీ చేశాము మరి మాట మీద నిలబడి రాజీనామా. చేస్తావా రుణమాఫీ పూర్తి అవ్వగానే కొత్త రేషన్ కార్డులు ఇస్తాము. ఇల్లు లేని వాళ్లకు ఇల్లు, 3 విడుతల్లో 5 లక్షల్లో ఇస్తాము. గరీబోల్ల ప్రభుత్వం, ఇందిరమ్మ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం. కామారెడ్డిలో రమణారెడ్డి ముఖ్య మంత్రుల పై గెలిచాను అని రాష్ట్రమంతా చెప్పుకొని తిరగడానికి 9 నెలలు పట్టింది కామారెడ్డి అభివృద్ధి గాలికి వదిలేసి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నీ మర్చిపోయావు కామారెడ్డిని అభివృద్ధి చేయడం చేతకాక పోతే గమ్మున ఊరుకో కానీ మేము చేపట్టిన అభివృద్ధిపై ఫిర్యాదులు చేస్తూ అభివృద్ధికి ఆటంకంగా మారకు కామారెడ్డి ని 150 కోట్లతో అభివృద్ధి చేస్తా అన్నావ్ అది ని.నిబద్ధతకే వదిలేస్తున్నాం రోడ్లు వేస్తం అంటే కంప్లైట్, నీళ్ల కోసం కంప్లేట్ , బోర్లు వేస్తాం అంటే కంప్లేట్ చేస్తున్న ఎంఎల్ఏ. ఏమైనా అభివృద్ధి పనులు చేయిద్దామంటే అధికారులు కాంట్రాక్టర్లు జంకుతున్నారు నేను ఇక్కడ ఎన్నికలలో పోటీ చేయకున్న ఈ గడ్డపై ఉన్న ప్రేమతో అభివృద్ధి చేసి కామారెడ్డి ప్రజల రుణం తిర్చుకుంట. ఆటో నగర్ ఏర్పాటు చేసి వారికి సహాయం చేస్తాం ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేద్దాం అంటే.. అభివృద్ధి చేయడానికి ఆయన ఎవరు అంటాడు. ఎంఎల్ఏ.. ఆయన చేస్తాడా అంటే చెయ్యడు. కామారెడ్డి అభివృద్ధికి అడ్డుకట్టగా నిలుస్తున్నాడు ప్రాణహిత చవెళ్ళ కు 200 కోట్లు బడ్జెట్ లో మంజూరు చేయించాం దేవుడు అవకాశం ఇచ్చిందు, రేవంత్ రెడ్డి సీఎం అయ్యాడు, కామారెడ్డి ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం సురేష్ షెట్కర్ కామెంట్స్... పెద్ద మనసుతో ఆదరించి గెలిపించినందుకు కామారెడ్డి ప్రజల రుణం తీర్చుకుంటా సురేష్ షెట్కర్. షబ్బీర్ అలీ సహకారంతో కామారెడ్డి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా. ఈ ఐదు సంవత్సరాలు ప్రజలకు అందుబాటులో ఉంటాను. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుంది. ఎంపీ సురేష్ షెట్కార్...

## ఘనంగా పివీ ప్రభాకర్ రావు జన్మదిన వేడుకలు,,



హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ కెరీటం ప్రతినిధి జమ్మికుంట పట్టణం ఆగస్టు 18 జమ్మికుంట తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ ఛాంబర్ చైర్మన్ పివి ప్రభాకర్ రావు జన్మదినం సందర్భంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు నీల నాగరాజు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులందరితో కలిసి హైదరాబాద్ లో పివీ ప్రభాకర్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అనంతరం జమ్మికుంట లో అనాధ వృద్ధులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు నీల నాగరాజు మాట్లాడుతూ.. మాజీ ప్రధాని భారతరత్న పివి నరసింహారావు కుమారుడు పివీ ప్రభాకర్ రావు పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి అని అలాగే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, కి సమస్యలు వివరించడంలో తన పాత్ర చాలా ఉందని అన్నారు, రానున్న కాలంలో తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ను రాష్ట్రవ్యాప్తంగా ఒక ఉన్నత స్థాయికి తీసుకురావడానికి సర్వశక్తుల స్వయంకృషితో పోరాడతామని జర్నలిస్ట్ అంటే ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి జర్నలిస్ట్ అని అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే వ్యక్తి అని జర్నలిజానికి తగిన న్యాయం చేసి రాష్ట్ర అభ్యున్నతికి మావంతు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నేదురు సమ్మయ్య, నియోజకవర్గ ఉపాధ్యక్షులు మద్దెర్ల కుమారస్వామి, అక్క పెల్లి నవీన్ కుమార్, కనవేని సతీష్ కుమార్, బదుగు రవి, మోర ప్రశాంత్, ముజీబ్, మోహిన్, రసమల్ల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ ప్రాధాన్యతపై వ్యాస రచన పోటీలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,18 : కోరుట్ల పట్టణంలోని లిటిల్ జీనియస్ పాఠశాలలో సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం రక్షాబంధన్ ప్రాధాన్యతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మన పండుగల విశిష్టతను తెలుపుటకు రక్షాబంధన మహోత్సవం, దాని ప్రాధాన్యతపై విద్యార్థులు ఎంత ఉన్నతమైన ఆలోచనలు కలిగి ఉన్నారో తెలుసుకునే ఉద్దేశంతో వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రతి ఒక్కరికీ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి మహాదేవ్, ప్రిన్సిపల్ కనకుంట్ల రాధాకృష్ణ, సంస్కృతి సేవా సమితి అధ్యక్షులు శ్రీపతి విశ్వ సాయి తేజ, జికూరి నరేందర్, శ్రీపతి రోహిత్, చాడ శివ, పిన్నంశెట్టి రాహుల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## తీజ్ పండుగలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

-ఎంపీ సురేష్ షెట్కార్

-మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందు ప్రియ...






తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18: కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన తీజ్ పండుగలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ , జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి మాచారెడ్డి మాజీ ఎంపీపీ సురేష్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

-ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్.



దుబ్బాక:ఆగస్టు18,(తెలంగాణ కెరటం) మొగులాయి గోల్కొండ నవాబులను ఎదిరించి బహుజన రాజ్యాన్ని స్థాపించిన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన్ ఉమర్ అన్నారు. ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్రావిడ బహుజన రాజ్యాధికారం ఆకాంక్షకు ప్రతీక సర్వాయి పాపన్న.గోల్కొండ నవాబులను ఓడించి సబ్బండ కులాలను ఏకం చేస్తూ దక్కన్ పీఠభూమి పై బహుజన ఘన రాజ్యాన్ని నిర్మించిన గొప్ప రాజు సర్వాయి పాపన్న. 374 యేండ్ల కింద 12 మంది స్నేహితులతో కలిసి మొదలుపెట్టిన సామాజిక విప్లవం 12 వేల సైన్యంగా ఎదిగి బహుజన రాజ్యాన్ని స్థాపించిన బహుజన చత్రపతి సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. మూలవాసుల ఘన చరిత్రకు మూలం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు.సబ్బండ కులాలకు సంపద అధికారాన్ని సమపాళ్లలో పంపిణి చేసిన నిజమైన రాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.అందుకే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ లందరూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పాపన్న సాధించిన ఘన చరిత్రను తెలంగాణాలో ప్రతి గడపకు తెలియజేస్తూ, అధికారం మన చేతుల్లో ఉంటె ఫలాలు మన సమాజానికి ఎలా అందుతాయో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధించిన ఘన చరిత్రను బహుజన సమాజానికి తెలియజేస్తూ మనం కూడా దేశంలో అదే స్ఫూర్తితో బహుజన రాజ్యాధికారం ఆకాంక్షను నెరవేర్చుకుందామన్నారు. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా సర్వయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమం.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 18):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వయి పాపన్న గౌడ్ చేసిన త్యాగం మరువలేనిది ఆయన చేసిన త్యాగం వేల కట్టలేనిది అని రేవల్లి జగదీష్ ఎస్సీ ఉపకులాల అధ్యక్షులునాగర్ కర్నూల్ జిల్లా కొనియాడారు.ఈ కార్యక్రమంలో కుంభం నారాయణ గౌడ్, ఫోటో యూనియన్ తాలూక అధ్యక్షులు దాసరి మొగులాల్ హిందీ పండిట్, ఇమ్మడి మల్లేష్, రంజీ టైలర్ వర్కర్స్, శ్రీరామ్ నాయక్ ఐ ఎన్ టి యు సి అచ్చంపేట తాలూకా ఉపాధ్యక్షులు, వెటర్నరీ డాక్టర్ పర్వతాలు, కుంభం మోహన్ గౌడ్, మైలారం రాములు, సాయిబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుని ఎన్నిక.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 18): పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుని ఎన్నిక సందర్భంగా ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేటలో పద్మశాలి కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటుచేసిన ఎన్నికల్లో కేంద్రంలో ఎన్నికల అధికారిగా బోడ రవీందర్ వ్యవహరించారు. ఈ ఎన్నికలో 70% పోలింగ్ జరిగిందని తెలిపారు. రేపు సోమవారం ఉదయం ఎన్నికల కౌంటింగ్ ప్రారంభించడం జరుగుతుందని సాయంత్రం వరకు ఎన్నికల కౌంటింగ్ పూర్తవుతుందని తెలిపారు. పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుని ఎన్నిలు ఓటింగ్ లో పద్మశాలి సంఘం అచ్చంపేట అధ్యక్షులు పులిజాల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోట కిషోర్ ఆధ్వర్యంలో ఎన్నికలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లికంటి కృష్ణయ్య, కర్నాటి రాములు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు మెట్టు గంగారం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న ఘనంగా ఉత్సవాలు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిది ఆగస్టు 18: బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పావన్న గౌడ్ 374 జయంతి సందర్భంగా ఓల్డ్ అల్వాల్ చౌరస్తా ఇందిరాగాంధీ స్టాచు వద్దనున్న పాపన్న గౌడ్ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పల్లె లక్ష్మణరావు గౌడ్ గారు మరియు తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి సాయిరాం గౌడ్ మరియు ఓల్డ్ ఆల్వాల్ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ అధ్యక్షులు వి నాగేశ్వరరావు మరియు ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ రెడ్డి గారు మరియు సిఎల్ యాదగిరి గారు సూర్య కిరణ్ రాజసింహారెడ్డి కేబుల్ శేఖర్ లావణ్య శ్రీశైలం యాదవ్, కృష్ణ గౌడ్ నరేష్ సదానంద్ రాజయ్య లక్ష్మీ సుధాకర్ రెడ్డి మధుకర్ నజీర్ వెంకన్న వెంకటరావు మధు మూర్తి ఎల్లమయ్య శరత్ దినేష్ శ్రీను కే రామచందర్ నగేశ్ గౌడ్ గారెలు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించిరి ఈ సందర్భంగా సిఎల్ యాదగిరి గారు సర్వాయి పాపన్న గౌడ్ గారి గురించి ఉపన్యాసించి నినాదాలు ఇచ్చిరి 12 మంది సైనికులతో ప్రారంభించి 12,000 మంది సైనికులతో 30 సంవత్సరాల పోరాటం చేసి ఢిల్లీని గడగడ లాడించి గోల్కొండ ను కైవసం చేసుకుని పాలించిన మొట్టమొదటి గౌడ సంఘం వ్యక్తిగా భారతదేశంలో పేరు పొందిన గొప్ప వ్యక్తి అని నాగేశ్వరరావు గారు అభివర్ణించిరి

## మాజీ ఎంఈఓ మృతి



తెలంగాణ కెరటం చేర్యాల ఆగస్టు 18: మాజీ ఎంఈఓ, ఆకునూర్ వాస్తవ్యుడు తుంగ రామస్వామి (84)శనివారం అర్ధ రాత్రి అన్నారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతితో గ్రామంలో విషాద చాయలు నెలకొన్నాయి. మృతునికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కాగా కుమారులలో ఒకరు ఓ దినపత్రిక కు ఇంచార్జీగా వ్యవహారిస్తుండగా మరి ఒకరు డాక్టర్ వృత్తిలో ఉండటంతో ఆయన మృతి వార్త తెలిసి పెద్ద సంఖ్యలో అభిమానులు గ్రామానికి చేరుకొని నివాళులు అర్పించారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని వారిని ఓదార్చారు. సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి తో పాటు కార్యకర్తలు, మాజీ ఎంపీపీ మెడిశెట్టి శ్రీధర్, పిఎసిఎస్ చైర్మన్ మేరుగు కృష్ణాగౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ మల్లేశం, చేర్యాల మున్సిపల్ చైర్మన్ స్వరూపారాణి, వైస్ చైర్మన్ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు పశ్చిమడ్ల సతీష్, ఆడెపు నరేందర్, ఉల్లెంగాలా ఏకానందం,చక్రధర్, హరి తో పాటు వివిధ పార్టీల నాయకులు అభిమానులు వారిని పరామర్శించి తుది వీడ్కోలు పలికారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగస్టు 18 : మండలంలోని గుగ్గిళ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెప్యాల సారయ్య గౌడ్-అరుణ దంపతుల కుమారుడు ప్రశాంత్ గౌడ్-కావ్య ల వివాహము ఆదివారం మండల కేంద్రంలోని సత్యార్జున ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, నాయకులు పులి కృష్ణ, చిలివేరి శ్రీనివాస్ రెడ్డి, చెప్యాల ఈశ్వరయ్య గౌడ్, మ్యాకల బుచ్చిరాజం తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా మాజీ ఎంపీపి ఏకగ్రీవం



చేర్యాల కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 18:చేర్యాల పట్టణ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా మాజీ ఎంపీపీ మెడిశెట్టి శ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక సంఘ భవనంలో జరిగిన సంఘం సమావేశంలో శ్రీధర్ అధ్యక్షునిగా ఎన్నికకాగా ప్రధాన కార్యదర్శిగా వెలుగల దుర్గయ్య,ఉపాధ్యక్షుడిగా వెలుగల రాజు,సహాయ కార్యదర్శిగా దాసరి నర్సిములు, కోశాధికారిగా దాసరి సమ్మయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యూత్ అధ్యక్షుడిగా నర్రా మహేష్, కార్యదర్శిగా ఖాతా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కొట్టె కరుణాకర్,వెలుగల నరేష్,కార్యదర్శిగా ఖాతా శ్రీనివాస్,సహాయ కార్యదర్శులుగా నారా చంద్రబాబు, ఉట్లపల్లి చక్రధర్,కోశాధికారిగా పిల్లి భాస్కర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అందరు సహకరించాలని అన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 374 జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం వలిగొండ ప్రతినిధి ఆగస్టు: 18 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో. శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా చెరుకు శివయ్య మాట్లాడుతూ తెలంగాణ తొలి రాజు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విప్లవ వీరుడు. శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గుర్తు చేశారు ముందుగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి. గౌడ సంఘం అధ్యక్షులు కొమ్మగాని ఐలయ్య గౌడ్ పూలదండ వేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్ . రాగిరు మల్లేష్ గౌడ్. ఈతాపు రాములు. ఈతాపు మల్లేశం. కొమ్మగాని జంగయ్య . రాగిరు రాములు గౌడ్. గోపగొని కుమార్. చెరుకు సత్యనారాయణ. దంతూరి రాములు. కోమ్మగాని లక్ష్మయ్య. చెరుకు అంజయ్య . మొగిలిపాక శివ చెరుకు ప్రశాంత్ చెరుకు స్వామి. ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళులు అర్పించినారు.

# దుబ్బాకలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



దుబ్బాక:ఆగస్టు18,(తెలంగాణ కెరటం) తెలంగాణ ధీరత్వానికి ప్రతీక బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం సిఎస్ఆర్ క్యాంప్ ఆఫీసులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా 374 వ జయంతి వేడుకలను నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ, దేశంలోనే తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ని తెలిపారు. బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యొక్క ఆశ సాధనకు బహుజనులు, దళితులు, పీడిత వర్గాలు పోరాడి సాధించాలని, బహుజనుల అభ్యున్నతికి కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటిసి అబ్బుల ఉ మారాణి బాలా గౌడ్, తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్, దుబ్బాక మున్సిపాలిటీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్ణంపల్లి రమేష్ గౌడ్, ఐరేని శివరాజం గౌడ్, చెన్నై భూపాల్ గౌడ్, నక్కంటి నరసింహులు గౌడ్, నర్సా గౌడ్, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి, ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి దళితుల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి పార్టీ

**-ఈనెల 21వ తేదీన భారత్ బంద్**

**-రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ర్యాకం శ్రీరాములు,**

**-దుబ్బాక అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కాల్వ లింగం**

**- కాల్వ నరేష్**



దుబ్బాక:ఆగస్టు18,(తెలంగాణ కెరటం) ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జాతీయ నాయకత్వ ఆదేశాల మేరకు భారత్ బంద్ నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ర్యాకం శ్రీరాములు,దుబ్బాక అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కాల్వ లింగం, కాల్వ నరేష్ తెలిపారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎస్సి, ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి దళితుల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి పార్టీకి మాల మరియు ఉపకుల సోదరులందరూ కలిసి వర్గీకరణ అంశాన్ని వెనక్కి తీసుకోవాలని ఈ నెల 21 న బందుకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ర్యాకం శ్రీరాములు, దుబ్బాక అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కాల్వ లింగం,కాల్వ నరేష్, ఆస స్వామి, ఆస రాజా శేఖర్, తూనికి సురేష్,తూనికి లింగం, బాబాజీ శ్రీనివాస్,బావాజీ రమేష్,బత్తుల స్వామి, మండల నరసింహులు, సుధాకర్, స్వామి,రాజు,ఆస దిలీప్,ఎల్లం,ఆస మహేష్, ఆస బక్కయ్య,దుబ్బాక మున్సిపల్ మరియు మండల దళిత నాయకులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు19) సంగారెడ్డి జిల్లా ఆదివారం రోజు నారాయణఖేడ్ లో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 374వ జయంతిని పురస్కరించుకొని ఘనంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సంజీవ రెడ్డి సోదరులు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ చంద్రశేఖర్ రెడ్డి ,కాంగ్రెస్ యువ నాయకులు సాగర్ శెట్కార్,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మేనల్లుడు దిలీప్ గౌడ్,ఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ ధారం శంకర్ సేట్, హాజరై పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు పాపన్న అని అన్నారు. జయంతి ఉత్సవాల్లో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్,కాంగ్రెస్ నారయణఖేడ్ మండల అధ్యక్షులు తాహెర్ సాబ్,శంకర్ ముదిరాజ్,మాణిక్యం,సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్,సంఘం ఖేడ్ గౌరవ అధ్యక్షులు రాంచెందర్ గౌడ్,నరసింహ గౌడ్,నాయకులు డా. బాలాగౌడ్,మహేష్ గౌడ్,సాయిబాబా గౌడ్,నరసింహులు గౌడ్,అనిల్ గౌడ్, సుభాష్ గౌడ్,యాద గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే




తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 19) సంగారెడ్డి జిల్లా రాఘవపూర్ సిద్ధి సరస్వతి మందిరము, పంచవటి ఆవరణలో శ్రీ శ్రీ శ్రీ కాశీనాథ్ బాబా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని కాశీనాథ్ బాబా గారికి శుభాకాంక్షలు తెలియజేసి వారి ఆశీర్వాదం తీసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పూజ్యశ్రీ 108 సోమలింగ శివాచార్య మహాస్వామీజీ గారు, పూజ్యశ్రీ సిద్ధాంత వైరాగ్య శిఖామణి దత్తగిరి మహారాజ్ గారు, పుజ్యశ్రీ మల్లయ్య గిరి మహారాజు గారు, పూజ్యశ్రీ సంగ్రామ్ మహారాజు గారు పూజ్యశ్రీ లక్ష్మి బెహేన్ జీ గారు తదితర మహారాజులు భక్తులు, ప్రజలు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే గారితోపాటు నారాయణఖేడ్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, జుజాల్ పూర్ తాజా మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, యువ నాయకులు ప్రశాంత్ సాగర్, మహేందర్ గౌడ్, ప్రమోద్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి:ఖేడ్



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 19)సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట్ ప్రియాంక కాలనీ లో కాలనీ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మించబోతున్న పోచమ్మ గుడి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ శాసన సభ్యులు డాక్టర్ పట్లోల సంజీవ రెడ్డి కార్యక్రమంలో నర్సింహ రెడ్డి నారాయణ్ గౌడ్ ,సుభాష్ గౌడ్ , గంగిరెడ్డి , విట్టల్ రెడ్డి ,పరందములు,డాక్టర్ ఫణి ,దండు పోచయ్య గార్లు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# నూతన వధువులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 19 పరిగి పట్టణానికి చెందిన దోమ రాములు కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మన ప్రియతమ నాయకులు,పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు...

# లైన్మెన్ నిర్లక్ష్యం వాళ్లని మరొక నిండు ప్రాణం బలిగొన్న కరెంటు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 19 ధరూర్ మండలం దారూర్ అనుబంధ గ్రామమైన తిమ్మానగర్ లో విషాదశాయలు. పాం హౌస్ యజమాని నిర్లక్షం వల్ల ఈరోజు ఉదయం పొలంకూ వెళ్లిన గుర్రం రవీందర్(28)తండ్రి అంజయ్య. తన పొలం నుండి పక్కన ఉన్న పొలంలోకి వెళ్తుంట్టే వరం మీద ఉన్నా ఇనుప కడ్డీ ని పట్టుకోగా కరెంట్ షాక్ తో అక్కడికక్కడే మరణించారు,మృతుడికి భార్య కూతురు ఉన్నారు ప్రభుత్వం మృతుడు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు...

## అప్పారి అశురాంతో పుట్టినరోజు వేడుకలు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 19 బీజేవైఎం మర్పల్లి మండలం ప్రధాన కార్యదర్శి శ్రీశైలం గౌడ్ జన్మదిన సందర్భంగా శ్రీ దత్తగిరి మహారాజ్ బర్దిపూర్ అప్ప ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్ లింగం గౌడ్ బీరప్ప పాల్గొన్నారు...

# నూతన వాటర్ సర్వీసింగ్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగష్టు 18: బెజ్జంకి మండల కేంద్రంలో ఆదివారం రోజున మణికంఠ జెట్ స్పీడ్ వాటర్ సర్వీసింగ్ సెంటర్ ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, చెట్టి రాజు, సూరం తిరుపతి, పులి కృష్ణ, పులి సంతోష్ గౌడ్, కొంకటి రాములు, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెక్కపల్లి రాజయ్యను పరామర్శించిన ప్రజా సేవకుడు నిమ్మ యాదయ్య

**-ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యలు తీరుస్తాను**

**-ప్రజా సేవకుడు నిమ్మ యాదయ్య**



దుబ్బాక:ఆగస్టు18,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు బీసీ కాలనీ నుండి డబల్ బెడ్రూమ్ లకు వెళ్లవలసిన మార్గంలో కరెంటు స్తంభాలు కూలిపోయి కింద పడడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకొని జరిగిన సంఘటనను ఎలక్ట్రిసిటీ అధికారులకు వివరించిన నిమ్మ యాదయ్య. ఎల్లప్పుడూ మీ సేవలో ఉంటానని అయన తెలిపారు. అనంతరం ఒకటో వార్డు దుబ్బాక నుండి మల్లయ్య పల్లికి వెళ్లవలసిన దారి మధ్యన గుంత పడడం రెండోసారి ఇట్టి విషయాన్ని మున్సిపల్ కమిషనర్ రమేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. తరువాత ఒకటో వార్డులోని మల్లాయపల్లి గ్రామానికి చెందిన చెక్కపల్లి రాజయ్య ఆరోగ్యం ఎలా ఉంది అని వారి ఇంటికి వెళ్లి తెలుసుకొని పరామర్శించడం జరిగిందని నిమ్మ యాదయ్య తెలిపారు. అయన వెంట వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.





# జిల్లా మార్కెటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,18 : కోల్ కతా వైద్య విద్యార్థినిపై జరిగిన సంఘటనకు నిరసనగా జగిత్యాల్ జిల్లా మార్కెటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం తహసిల్ చౌరస్తాలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని, అలాంటి వైద్యులపై ఈ మారణకాండ జరగడం చాలా సిగ్గుచేటని అన్నారు. దీనికి కారకులైన దోషులను వెంటనే శిక్షించి మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు ఏకతాటిపై నిర్ణయం తీసుకొని వైద్యులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుండు సుధాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సంతోష్, ఉపాధ్యక్షుడు రాజశేఖర్, అంజన్న, సహాయ కార్యదర్శి గంగారెడ్డి, ప్రచార కార్యదర్శి సంపత్, కార్యవర్గ సభ్యులు పృథ్వీరాజ్, కార్తీక్, కీర్తి కుమార్, సభ్యులు రవి, రాజేందర్, ఆనంద్, రియాజ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు ఎంపికైన కోరుట్ల గురుకుల విద్యార్థులు

**-అద్భుతమైన ఆసనాలతో విద్యార్థుల యోగా ప్రదర్శన**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,18 : జగిత్యాల జిల్లా కేంద్రంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల మేనేజ్మెంట్ సౌజన్యంతో శుక్రవారం రోజు జిల్లా స్థాయి యోగా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జగిత్యాల జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి 100 మంది యోగా శిక్షణ విద్యార్థులు పాల్గొనగా, అందులో కోరుట్ల గురుకుల పాఠశాల (బాయ్స్) లింగమ్మ గార్డెన్ విద్యార్థులు 12 మంది హన్షిత్, మిక్విన్త్, శశాంక్, రఘురామ్, అఖిల్, శివ చైతన్య, సాయి వర్షిత్, మారుతీ, తదితరులు రాష్ట్ర స్థాయి యోగ శిక్షణకకు ఎంపిక అయ్యారు. విద్యార్థులు అద్భుతమైన యోగా ప్రదర్శన చేసి, జడ్జిలతో మంచి మార్కులు సాధించారు. ఇందులో నలుగురు గోల్డ్ మెడల్, మరో నలుగురు సిల్వర్ మెడల్, మరో నలుగురు బ్రాంజ్ మెడల్ లు సాధించారు. మిగతా విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్స్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బండి బాబు, వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్, మానస, పీడీ పిటిలు జగన్, అజయ్ పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,18 : కౌండిన్య గౌడ సంఘం ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో ఆదివారం బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374,వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, నాయకులు అన్నం అనిల్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ పోరాట వీరులు పాపన్న గౌడ్ త్యాగాలను స్మరించుకున్నారు. సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమ తెలంగాణ యువతకు స్ఫూర్తి దాయకమని అన్నారు. పాపన్న గౌడ్ ఛత్రపతి శివాజీకి సమకాలికుడని, శివాజీ మహారాష్ట్రలో ముస్లిం పాలన అంతానికి ఏ విధంగా పోరాడాడో, తెలంగాణాలో పాపన్న గౌడ్ ఆదే విధంగా ముస్లిం పరిపాలనకు వ్యతిరేకంగా ఉద్యమం చేశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతుగంటి శ్రీనివాస్, మద్దుల గంగాధర్, బూర్గు లక్ష్మిరాజం, ఆదిపల్లి మహేష్, బర్గ శ్రీను, పోతుగంటి రాము, పోతుగంటి రవి, శంకర్, బట్టు శేఖర్, కోయిల నాగరాజు, సాయి, రాంబాబు, భీమ లింగం, రవి, ప్రభాకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర పహాడ్ లో ఘనంగా పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 18: తాడ్వాయి మండలం ఎర్ర పహాడ్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి గోల్కొండ కోట ను ఏలిన మహావీరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం నాయకులు అశోక్ గౌడ్, శివ గౌడ్, నందగౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## ఇండియన్ స్పైగా దళపతి విజయ్..

### యాక్షన్ ప్యాక్డ్‌గా 'గోట్' మూవీ ట్రైలర్

తమిళ అగ్ర కథానాయకుడు దళపతి విజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' ఈ సినిమాకు వెంకట్ ప్రభు దర్శకత్వం వహిస్తుండగా.. ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను సెప్టెంబర్ 05న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదల తేదీకి ఇంకా 18 రోజులే ఉండడంతో వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రబృందం. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసిన మేకర్స్ తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తే.. విజయ్ ఇండియన్ సీక్రెట్ స్పై ఏజెంట్‌గా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. విజయ్ డ్యూయల్ రోల్‌లో నటించిన ఈ ట్రైలర్ ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగింది. ఇక ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని కల్పతి ఎస్ అఘోరం నిర్మిస్తున్నాడు. మీనాక్షి చౌదరి, వైభవ్, ప్రేమి అమరెన్, యుగేంద్రన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## సుజీత్ సినిమా.. నాని తీపి కబురు

టాలీవుడ్లో ఎప్పటికప్పుడు ఎగ్జైటింగ్ మూవీస్ చేస్తూ.. సినిమా సినిమాకూ వైవిధ్యం చూపిస్తూ.. రేంజ్ పెంచుకుంటూ వెళ్తున్న నటుడు నేచురల్ స్టార్ నాని.గత ఏడాది 'దసరా' లాంటి ఊర మాస్ మూవీతో మెప్పించిన అతను.. ఆపై 'హాయ్ నాన్న' లాంటి క్లాస్ మూవీతోనూ ఆకట్టుకున్నాడు. ఇప్పుడతను 'సరిపోదా శనివారం' అనే క్లాస్, మాస్ మిక్స్ చేసిన సినిమాతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నాడు. నాని ఫ్యూచర్ ప్రాజెక్టుల విషయంలో మొన్నటిదాకా కొంచెం గందరగోళం నెలకొంది. క్లారిటీ మిస్ అయింది. 'బలగం' ఫేమ్ వేణుతో చేయాల్సిన సినిమా క్యాన్సిల్ కాగా.. 'ఓజీ' దర్శకుడు సుజీత్‌తో సినిమా ఉంటుందా లేదా అనే సందేహాలు నెలకొన్నాయి. అలాగే హిట్-3 సంగతేంటి.. 'దసరా' తర్వాత మళ్లీ శ్రీకాంత్ ఓదెలతో జట్టు కడతాడా లేదా అనే డౌట్లు కూడా వచ్చాయి.ఐతే ఇప్పుడు నాని లైనప్ మీద పూర్తి స్పష్టత వచ్చేసినట్లే కనిపిస్తోంది. శ్రీకాంత్ ఓదెలతోనే నాని తర్వాతి చిత్రం ఉండబోతోంది. దాంతో పాటుగా హిట్-3ని కూడా సమాంతరంగా పూర్తి చేయబోతున్నాడు నాని. వీటి గురించి సెప్టెంబరు తొలి వారంలో అధికారిక ప్రకటనలు వస్తాయి. అంతే కాక సుజీత్ దర్శకత్వంలో సినిమా ఉంటుందా లేదా అనే సందేహాలు కూడా నాని తెరదించేశాడు. సుజీత్‌తో సినిమాను కన్ఫమ్ చేయడమే కాక.. అభిమానులు ఎప్పట్నుంచో తనను చూడాలనుకుంటున్న పవర్ ఫుల్, ఫెరోషియస్, మాస్ అవతారంలో తనను సుజీత్ ప్రెజెంట్ చేయబోతున్నట్లు అతను చెప్పడం విశేషం.



## సిద్ధు బాయ్.. అంత ఎదిగిపోయాడు

ఒక స్టార్ హీరో సినిమాలో ఇంకో స్టార్ హీరో క్యామియో రోల్ చేయడం మామూలే. కొన్నిసార్లు ఆ హీరో రేంజి కంటే పెద్ద ఇమేజ్ ఉన్న హీరోనే క్యామియో పాత్రకు తీసుకుంటారు.అలాంటి పాత్రలు కొన్ని నిమిషాలు కనిపించినా ఇంపాక్ట్ వేరే లెవెల్లో ఉంటుంది. ప్రేక్షకులకు మంచి కిక్.. సినిమాకు మంచి బూస్ట్ ఇస్తాయి. ఐతే టాలీవుడ్ లేటెస్ట్ రిలీజ్ 'మిస్టర్ బచ్చన్'లో ఎవ్వరూ ఊహించని క్యామియో ఆశ్చర్యానికి గురి చేసింది. ఆ పాత్ర చేసింది యువ నటుడు సిద్ధు జొన్నలగడ్డ కావడం విశేషం. ఈ చిత్రంలో అతను ప్రత్యేక పాత్ర పోషించారని ఎవ్వరికీ తెలియదు. దాన్నొక సర్ప్రైజ్ లాగా దాచిపెట్టారు. కనీసం ఇందులో ఒక సర్ప్రైజ్ క్యామియో ఉందని కూడా టీం వేదికల మీద చెప్పలేదు. దీంతో నిజంగా ప్రేక్షకులు సినిమాలో సిద్ధును చూసి ఆశ్చర్యపోయారు. మన సినిమాల్లో హీరో కుటుంబం ఆపదలో ఉంటే.. ఇలాంటి క్యామియోతో మరో హీరో రంగప్రవేశం చేసి కాపాడ్డం కామనే. బ్రూస్ లీ, జైలర్.. ఇలా చాలా సినిమాల్లో ఇలాంటివి చూడొచ్చు. ఐతే మాస్ రాజా లాంటి పెద్ద స్టార్ సినిమాలో.. సిద్ధు క్యామియో చేశాడంటే తన రేంజ్ ఎంత పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ చిత్రాలతో అతడికి యూత్‌లో మాంచి ఫాలోయింగ్ వచ్చింది. దీన్ని హరీష్ శంకర్ క్యాష్ చేసుకునే ప్రయత్నం చేశాడు 'మిస్టర్ బచ్చన్'లో. ప్రి క్లైమాక్స్‌లో చిక్కుల్లో పడ్డ హీరో ఫ్యామిలీని సిద్ధునే రక్షిస్తాడు. తన ఎంట్రీతో థియేటర్లు దద్దరిల్లిపోయాయి. 'టిల్లు' స్టైల్ కొనసాగిస్తూ తనదైన శైలిలో పంచ్ డైలాగులు పేలుస్తూ సిద్ధు ఉన్న కొన్ని నిమిషాలు అలరించాడు. 'మిస్టర్ బచ్చన్' సినిమా అంచనాలకు తగ్గట్లు లేకపోయినా ఈ క్యామియో మాత్రం బాగానే ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.



## తన కష్టానికి ఎన్ని అవార్డులైనా తక్కువే..



విలక్షణ నటుడు.. ఈ మాట వినగానే అందరికీ కమల్ హాసన్ గుర్తుకొచ్చేవారు. సినిమాకు సినిమాకు పాత్ర పరంగా, లుక్ పరంగా వైవిధ్యం చూపించడంలో ఆయన్ని మించిన వారు లేరనే అభిప్రాయం ఉండేది.ఒకే సినిమాల్లో రకరకాల గెటప్పుల్లో.. గుర్తుపట్టలేని విధంగా కనిపించి ఆశ్చర్యపరిచేవారు కమల్.ఐతే తర్వాతి తరంలో కమల్‌ను మ్యాచ్ చేయగల వైవిధ్యమైన హీరో అంటే విక్రమ్ అనే చెప్పాలి. తన ప్రతిభ గురించి.. డెడికేషన్ గురించి ఎంత చెప్పినా తక్కువే. పాత్ర కోసం అతను ఏం చేయడానికైనా సిద్ధం.'సేతు' అనే సినిమాలో నల్లగా, బలహీనంగా కనిపించడం కోసం గంటల తరబడి ఎండలో నిలబడ్డం, తిండి మానేయడం తనకే చెల్లింది. స్టార్ ఇమేజ్ సంపాదించాక కూడా అతడి తపన పెరిగిందే తప్ప తగ్గలేదు. పితామగన్ (శివపుత్రుడు), అన్నియన్ (అపరిచిడుతు), ఐ లాంటి సినిమాల విక్రమ్ ఎంత శ్రమించాడో అందరికీ తెలిసిందే. కేవలం మేకప్‌తో మేనేజ్ చేయడం కాకుండా ఒళ్ళు హూనం చేసుకుని పాత్ర కోసం లుక్ మార్చుకోవడం విక్రమ్‌కే చెల్లు. ఇప్పుడు విక్రమ్ 'తంగలాన్' అనే సినిమాతో పలకరించాడు. ఇన్నాళ్లూ చేసిన పాత్రలన్నీ ఒకెత్తు.. ఇదొక ఎత్తు అనేలా ఉంది తంగలాన్ క్యారెక్టర్. ఇందులో విక్రమ్ లుక్ గురించి.. నటన గురించి ఎంత చెప్పినా తక్కువే. సినిమా మొదలైన కొన్ని నిమిషాలకే మనం చూస్తున్నది విక్రమ్ అనే నటుడిని అని మరిచిపోతాం. తంగలాన్ అనే పాత్రతో కనెక్ట్ అయిపోతాం. అంతగా ఆ పాత్రలో ఒదిగిపోయాడు

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

## టీఉద్యోగుల జేఏసి రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్



ద్యోగుల,ఉపాధ్యాయుల, కార్మికుల,పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామని టీ ఉద్యోగుల జేఏసి రాష్ట్ర చైర్మన్,టీ ఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అన్నారు.ఆదివారం జిల్లా టీ ఎన్జీఓల సంఘ భవన్ ఆవరణలో మొదటిసారిగా జగిత్యాల జిల్లా కేంద్రంకు వచ్చిన జగదీశ్వర్ ను టీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్ %d% జిల్లా కార్యదర్శి నాగేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం దిశగా కార్యాచరణ రూపకల్పన కు 15 మందితో రాష్ట్ర స్థాయిలో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగుల స్నేహపూర్వక సర్కారు అని చెప్పి చివరకు సంఘాలను నిర్వీర్యం చేయాలని చూసిందని,ఒకటో తేదీన వేతనాలు కూడా ఇవ్వలేదన్నారు. కొత్త ప్రభుత్వం ఒకటో తేదీన ఉద్యోగులకు వేతనాలు,పెన్షనర్లకు పెన్షన్లు ఇస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఏపి లో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులను తిరిగి తెలంగాణకు తీసుకు వచ్చేందుకు చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. పెండింగ్ డి.ఏ.లు, పీ ఆర్ సీ అమలు, నగదు రహిత వైద్య సేవలు,317 జీవో,సి.పి.ఎస్.రద్దు,ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు నిబంధనల అమలు,పెన్షనర్లకు డైరెక్టరేట్ ఏర్పాటు వంటి 36 సమస్యల పరిష్కారానికి పోరాడుతామన్నారు.త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని కలిసి మాట్లాడుతామని పేర్కొన్నారు..టీ ఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్, జిల్లా కార్యదర్శి నాగేందర్ రెడ్డి, కోశాధికారి షాహిద్ బాబు,

సహ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, టీపెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, టి.జీ.ఓ. నాయకులు కందుకూరి రవి బాబు, అరిగెల అశోక్, నాల్గవ తరగతి జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, ఉపాధ్యాయ సంఘ నాయకులు వొడ్నాల రాజశేఖర్, బైరం హరికిరణ్, కార్మిక,పెన్షనర్ల నాయకులు వెల్ముల ప్రకాష్ రావు, టిఎన్జిఓ నాయకులు రవిచంద్ర, రవిందర్, మమత, రాజేశం, సుగుణాకర్, మధుకర్, మహమూద్, భువనేశ్వర్, కుమార స్వామి, ప్రమోద్, ప్రసాద్, సురేందర్, సోహెల్, ముజాహిద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న జయంతి వేడుకలలో పాల్గొన్న చందేపల్లి గౌడ సంఘం నాయకులు





సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా గుండాల మండల కేంద్రంలో పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన చందేపల్లి గౌడ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో చందేపల్లి గౌడ సంఘం అధ్యక్షులు గుళ్లపల్లి శ్రీశైలం, మాజీ అధ్యక్షులు సుదగాని ఆంజనేయులు, మాజీ ఉపాధ్యక్షుడు కళ్లెం యాదగిరి, గౌడ సంఘం నాయకులు కళ్లెం శ్రీనివాస్, బొల్లెపల్లి ఐలయ్య, కళ్లెం వెంకటేష్, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సుదగాని నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాపన్న గౌడ్ స్ఫూర్తితో బహుజన రాజ్యాధికారాన్ని సాధిద్దాం

**– బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షలు రాపాక శ్రీశైలం**



జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ జెరిపోతుల మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు నిర్వహించగా ముఖ్య అతిథిలుగా జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు రాపాక శ్రీశైలం పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఖిలాషాపూర్ గ్రామంలో ఆగస్టు 18,1650 లో కల్లు గీత గౌడ కులం లో జన్మించి, తల్లి కోరిక మేరకు కులవృత్తిని చేపట్టినప్పటికీని,నాటి గోల్కొండ పాలకులు కుతుబ్ షాహి రాజుల ఆగడాలను సహించలేక కుల వృత్తిని వదిలి రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పోరాటం చేశాడు. బహుజన కులాలను సంఘటితం చేసి తురుష్కుల సైన్యాలను ఓడించి భువనగిరి కోటను స్వాధీనపరచుకొని సుమారు 30 సంవత్సరాలు పరిపాలన సాగించాడు.ఆ తర్వాత 1709లో గోల్కొండ కోటపై దండెత్తి దానిని కూడా స్వాధీనం చేసుకొని మరో ఏడు సంవత్సరాలు గోల్కొండ రాజ్యాన్ని పరిపాలించడం మాత్రమే కాకుండా,ఢిల్లీ మొగల్ చక్రవర్తులకు కప్పం కట్టకుండా తనను తానే చక్రవర్తిగా ప్రకటించుకున్న మొట్టమొదటి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.బహుజన కులాలన్నిటికీ సర్దార్ సర్వాయి పాపన్న గారి జీవితం, పోరాటం, సాధించిన విజయాలు ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బహుజన కులాలు ఏకంమై బహుజన రాజ్యాధికారాన్ని సాదించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు భూమిగారి రాజేందర్, జనగామ నియోజకవర్గ అధ్యక్షులు చిలుముల అర్జున్, జనగామ నియోజకవర్గ మహిళా కన్వీనర్ ఇనుముల శిల్ప,నాయకులు రాజశేఖర్, మహేందర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బషీర్ అహ్మద్ మృతి





ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు సీనియర్ నాయకుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహాదేవపూర్ గ్రామపంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ బషీర్ అహ్మద్(76) ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు 1969 లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ఉద్యమ పోరాటంలో మహాదేవపూర్ మండలంలో కీలకపాత్ర పోషిస్తూ తెలంగాణ ఉద్యమాన్ని తనదైన శైలిలో పోరాటం నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ మంథని నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఉమ్మడి రాష్ట్ర మాజీ స్పీకర్ దివంగత నేత శ్రీపాదరావు ప్రధాన అనుచరుడైన బషీర్ అహ్మద్ మహాదేపూర్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ గా రెండుసార్లు పదవి బాధ్యతలను కొనసాగించారు ఇటీవల ఎమ్మెల్యే ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారు బషీర్ అహ్మద్ గుండెపోటుతో మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట రాజబాబు, ఇర్షాద్, తోపాటు పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేస్తూ బషీర్ అహ్మద్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని ఆవేదన వ్యక్తపరిచారు మరోవైపు తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్, అయుబుద్దిన్, సట్ల సత్యం, బషీర్ అహ్మద్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరుస్తూ ఘనంగా నివాళు లర్పించారు. బషీర్ అహ్మద్ అంతిమయాత్రలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు తెలంగాణ ఉద్యమకారులు, పలు సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# బషీర్ అహ్మద్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

ృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని మహాదేవపూర్ ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు ఆదివారం ఒక ్రకటనలో పేర్కొన్నారు మహదేవపూర్,సీనియర్ మైనారిటీ ంగ్రెస్ నాయకుడు ఎండి బషీర్ అహ్మద్(76) మృతి కాంగ్రెస్ ార్టీకి తీరనిలోటనీ సంతాపం వ్యక్తం చేశారు. శ్రీపాదరావు ాజకీయాలలో ప్రవేశించిన నాటి నుండి కాంగ్రెస్ పార్టీ ెంట ఉంటూ పార్టీ కార్యక్రమాలలో క్రియాశీలకంగా వ్యవహరించి కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో ప్రధాన భూమిక పోషించిన బషీర్ అహమ్మద్ సేవలు మరువలేనివని పేర్కొన్నారు. సుమారు ఐదు దశాబ్దాల పాటు పార్టీకి సేవలందించడంతోపాటు పలువురికి మార్గదర్శంగా నిలిచిన బషీర్ అహ్మద్ ఆదర్శ ప్రాయుడని అన్నారు. బషీర్ అహమ్మద్ కుటుంబసభ్యులను పరామర్శించిన రాజబాబు వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, కాంగ్రెస్ పార్టీ లోని ప్రతి కార్యకర్త బషీర్ ఖాన్ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

# జక్రాన్ పల్లి రజకులపై సాంఘిక బహిష్కరణ ఎత్తివేయాలి

ామ అభివృద్ధి కమిటీ పెత్తందారుల పైన ట్టపరమైన చర్యలు తీసుకోవాలి.... ఫైళ్ళ శయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి .... ేదీ:18-8-2024.(ఆదివారం) ిజాంబాద్ రూర్రల్ జక్రాన్ పల్లి మండల ంద్రంలో 8 నెలల నుంచి రజకులపై రుగుతున్న సాంఖ్య బహిష్కరణ వెంటనే ్తివేసి సాంఘిక పరిష్కరణ పాల్పడిన ెత్తందారులని అరెస్టు చేసి చట్టపరంగా ిక్షించాలని తెలంగాణ రజక వృత్తిదారుల ంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్ ేశారు. గ్రామంలో రజకులకు సిపిల్లలకుపాలు పోయనియడం లేదు, కిరాయిఆటోలు ఎక్కనియడం ేదు, కూలి పనులకు పిలవడం లేదు, రజకుల వ్యవసాయ భూములకు ్రాక్టర్లను కూడా రానీయడం లేదు రజకులను ఎవరైనా పనులకు పిలిస్తే హాయం చేస్తే పదివేల రూపాయల జరుమన విధిస్తామని గ్రామ అభివృద్ధి మిటీ పేరుతో పెంత్తాదార్లు హుకుం జారీ చేశారు. జరిగి 8 నెలలు డిచిన స్థానిక అధికార యంత్రాంగం పట్టి పట్ట నట్టుగా చోద్యం ూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రజకులకు అసైన్మెంట్ చ్చినటువంటి భూమిని కూడా కబ్జా చేయాలని పెత్తందారు ్రయత్నించడాన్ని రజకులు వ్యతిరేకించినందుకు మా పైన సాంఘిక హిష్కరణ వేశారని రజక మహిళలు,యువకులు, తెలిపారు. ఈ ంఘటన తెలుసుకోవడానికి తెలంగాణ రజకవృత్తిదారుల సంఘం రాష్ట్ర ్రధాన కార్యదర్శి ఫైళ్ళ ఆశయ్య జక్రాన్ పల్లి గ్రామాన్ని సందర్శించి ాధితులు అడిగి సమస్యను తెలుసుకోవడం జరిగింది. వెంటనే పోలీస్, ెవెన్యూ యంత్రాంగం రజకులకు తగిన రక్షణ కల్పించి సాంఘిక హిష్కరణలు ఎత్తివేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రజక ్యవేదిక అధ్యక్షులు గోపనపల్లి శంకర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ల్లపువెంకటేష్, రజక ఐక్యవేదిక జిల్లా సాంస్కృతిక కన్వీనర్ జగడం ోషన్న, జక్రాన్ పల్లి గ్రామ అధ్యక్షులు జగడం భూషణ్, చిక్కాల శ్రావణ్ ుమార్ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు జగడం సురేష్, గ్రామ మిటీ సభ్యులు జగడం మోహన్, జగడం అభిమన్య, పవన్, పద్మ, ్యామల, చిన్నుబాయి, తదితరులు పాల్గొన్నారు. ఇట్లు: జగడం భుశన్న ామ అధ్యక్షులు,జక్రాన్ పల్లి రజకులపై సాంఘిక బహిష్కరణ ఎత్తివేయాలి



.. గ్రామ అభివృద్ధి కమిటీ పెత్తందారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.... ఫైళ్ళ ఆశయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి .... తేదీ:18-8-2024.(ఆదివారం) నిజాంబాద్ రూర్రల్ జక్రాన్ పల్లి మండల కేంద్రంలో 8 నెలల నుంచి రజకులపై జరుగుతున్న సాంఖ్య బహిష్కరణ వెంటనే ఎత్తివేసి సాంఘింక పరిష్కరణ పాల్పడిన పెత్తందారులని అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. గ్రామంలో రజకులకు పసిపిల్లలకుపాలు పోయనియడం లేదు, కిరాయిఆటోలు ఎక్కనియడం లేదు, కూలి పనులకు పిలవడం లేదు, రజకుల వ్యవసాయ భూములకు ట్రాక్టర్లను కూడా రానీయడం లేదు రజకులను ఎవరైనా పనులకు పిలిస్తే సహాయం చేస్తే పదివేల రూపాయల జరుమన విధిస్తామని గ్రామ అభివృద్ధి కమిటీ పేరుతో పెంత్తాదార్లు హుకుం జారీ చేశారు. జరిగి 8 నెలలు గడిచిన స్థానిక అధికార యంత్రాంగం పట్టి పట్ట నట్టుగా చోద్యం చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రజకులకు అసైన్మెంట్ ఇచ్చినటువంటి భూమిని కూడా కబ్జా చేయాలని పెత్తందారు ప్రయత్నించడాన్ని రజకులు వ్యతిరేకించినందుకు మా పైన సాంఘిక బహిష్కరణ వేశారని రజక మహిళలు,యువకులు, తెలిపారు. ఈ సంఘటన తెలుసుకోవడానికి తెలంగాణ రజకవృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫైళ్ళ ఆశయ్య జక్రాన్ పల్లి గ్రామాన్ని సందర్శించి బాధితులు అడిగి సమస్యను తెలుసుకోవడం జరిగింది. వెంటనే పోలీస్, రెవెన్యూ యంత్రాంగం రజకులకు తగిన రక్షణ కల్పించి సాంఘిక బహిష్కరణలు ఎత్తివేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రజక ఐక్యవేదిక అధ్యక్షులు గోపనపల్లి శంకర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపువెంకటేష్, రజక ఐక్యవేదిక జిల్లా సాంస్కృతిక కన్వీనర్ జగడం పోషన్న, జక్రాన్ పల్లి గ్రామ అధ్యక్షులు జగడం భూషణ్, చిక్కాల శ్రావణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు జగడం సురేష్,
గ్రామ కమిటీ సభ్యులు జగడం మోహన్, జగడం అభిమన్య, పవన్, పద్మ, శ్యామల, చిన్నుబాయి, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపుల అభ్యున్నతికి కృషి చేస్తా

## జిల్లా అధ్యక్షులు సన్మానించిన కాపు సంఘం నేతలు



మున్నూరు కాపులు సామాజికంగా రాజకియంగా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కృషి చేస్తానని జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ రావు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా నూతనంగా నియామకమై ఆదివారం ఎండపల్లి మండలంలోని పాత గ్రామానికి మొదటిసారి వచ్చిన మున్నూరు సంఘం జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ కు ఆ సంఘం నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గజమాలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుని ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావాల్సిందిగా సంఘం నేతను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మున్నూరు కాపు సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను రక్షించే వారికి శుభాకాంక్షలు తెలిపారు

## ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు డా హిప్నో పద్మా కమలాకర్

హైదరాబాద్ : మహిళలను గౌరవించి, రక్షించే వారికి ప్రోగ్రెసివ్ సైకాలజిన్ట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు డా హిప్నో పద్మా కమలాకర్ శుభాకాంక్షలు తెలిపారు. రక్షా బంధన్ సమాజంలో అత్యంత ప్రసిద్ధ పండుగలలో ఒకటిని తెలిపారు. మనుషులు మధ్య సంబంధాన్ని తెలిపే రోజుగా జరుపుకుంటారన్నారు. ఆంగ్లంలో, ' రక్షా బంధన్ ' అంటే 'రక్షణ, బాధ్యత లేదా సంరక్షణ బంధం' అని అంటారన్నారు. డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ముషీరాబాద్ ఎస్సీ బాలికల హాస్టల్లో స్వాతంత్ర్యం దినోత్సవ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు లియో హిమకర్ ,లయన్ డా.హిప్నో పద్మా కమలాకర్, దుస్తులు ,పుస్తకాలు, పోషకాహారం, బహుమతులు అందజేశారు. రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ ఐక్యత, ప్రేమని తెలిపేదే రాఖీ అన్నారు. ఒకరికొకరు మధ్య ఉండే లోతైన ప్రేమ, ప్రేమకు రక్షణ ప్రతీకగా ఇది అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు. ఈ పండుగ తోబుట్టువుల మధ్య బంధాన్ని బలోపేతం చేయడమే కాకుండా కుటుంబంలో ఐక్యత, ప్రేమ, గౌరవాన్ని పెంపొందిస్తుందన్నారు. ఇది ఏదైనా సంబంధంలో అవసరమైన విధేయత, విశ్వాసం, మద్దతు యొక్క విలువలకు రిమైండర్గా పనిచేస్తుందని తెలిపారు. రక్షా బంధన్ హద్దులు దాటి, కుటుంబాలను ఒకచోట చేర్చి, బంధం యొక్క ప్రాముఖ్యతను పటిష్టం చేస్తుందని చెప్పారు. ఇది ప్రేమ యొక్క విడదీయరాని బంధం యొక్క వేడుక పాల్గొన్న అందరికీ ఆనందం మరియు ఆనందాన్ని కలిగించే ప్రతిష్టాత్మకమైన సంప్రదాయమన్నారు. 1905లో బెంగాల్ విభజన సమయంలో, రవీంద్రనాథ్ ఠాగూర్ బెంగాల్లోని హిందువులు, ముస్లింల మధ్య ఐక్యత, ప్రేమ భావాన్ని కలిగించడానికి రాఖీ మహోత్సవ్ - సామూహిక రక్షా బంధన్ పండుగను ప్రారంభించారన్నారు. వర్గాల మధ్య చిచ్చు పెట్టే బ్రిటిష్ వారి ప్రయత్నాలకు ప్రతిగా ఆయన ఈ సంప్రదాయాన్ని ప్రారంభించారని తెలిపారు. మగపిల్లలు ఎలా ఉంటారు, వారితో ఎలా మెలగాలో చిన్న చిన్న టేక్నిక్స్ ద్వారా హిమకర్ వివరించారు . హాస్టల్లో హెడ్ భానుప్రియ విద్యార్థులు పాల్గొన్నారు.




హిమకర్ కి రాఖీ కడుతున్న బాలలు

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net